రెజ్లింగ్ క్రీడాకారులను
వేధించిన వారిని శిక్షించాలి

- ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌పై ఫోక్సోచట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. కర్నూలు కలెక్టరేట్ ముందు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఢిల్లీ నగరంలో రెజ్లింగ్ క్రీడాకారులపై లైంగిక దాడికి నిరసన తెలుపుతూ ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఐద్వా జిల్లా కార్యదర్శి ఎన్.అలివేలు, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నగేష్, సిఐటియు జిల్లా అధ్యక్షులు పి ఎస్.రాధాకృష్ణ, రైతుసంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు రంగప్ప మాట్లాడారు. భారతదేశ కీర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేలాగా రెజ్లర్ల మహిళా క్రీడాకారుల బంగారు , కాంస్య పథకాలను ఒలంపిక్ టిక్కో ఒలంపిక్‌లో సాధిస్తుంటే వారికి అండగా నిలవాల్సిన జాతీయ రెజ్లింగ్ ఫెడరేషన్ అధ్యక్షులు బ్రిజ్‌భూషణ్, శరణ్‌సింగ్ బిజెపి ఎంపి కంచె చేను మేసినట్లు కాపాడాల్సిన అధ్యక్షుడే వారిణి లైంగిక వేధింపులకు పాల్పడుతున్న వారి సమస్యలను ఎవరు పరిష్కరించాలని ప్రశ్నించారు. క్రీడాకారులపై లైంగిక వేధింపులకు పాల్పడిన వారి పైన చర్య తీసుకోవాలని జనవరి నెలలో ఆందోళనకు దిగితే ప్రభుత్వం కమిటీ వేసి విచారిస్తామని హామీ ఇచ్చి నాలుగు నెలలైనా పట్టించుకోకపోవడంతో ఐదు రోజుల కిందట ఏడుగురు మహిళా రెజ్లింగ్ క్రీడాకారులు సుప్రీంకోర్టును ఆశ్రయించారన్నారు. కోర్టు సైతం ఇది తీవ్రమైన ఆరోపణ తక్షణమే ఢిల్లీ పోలీసులు స్పందించి చర్య తీసుకోవాలని ఆక్షేపించింది. అయినా సరే బిజెపి ఎంపీని కాపాడడం కోసం ఎలాంటి చర్యలు తీసుకోకుండా లైంగిక వేధింపులకు గురైన క్రీడాకారుణులపైన వారి కుటుంబ సభ్యుల పైన దౌర్జన్యాలకు బెదిరింపులకు పాల్పడడం ఆర్థికంగా సహకరిస్తామని ఆశ పెడుతున్నారని చెప్పారు. ఐదు రోజులుగా రాత్రి పగలు ఎండ వాన అనకుండా రెజ్లింగ్ క్రీడాకారులు జంతర్మంతరులో ఆందోళన చేస్తుంటే దేశవ్యాప్తంగా మేధావులు ప్రజాసంఘాలు ముఖ్యంగా మహిళ రైతు సంఘాలు జమ్మూ కాశ్మీర్ మాజీ గవర్నర్ మాలిక్ లాంటి మేధావులు మద్దతుగా నిలుస్తున్నా ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని విమర్శించారు. తక్షణమే మోడీ ప్రభుత్వం రెజ్లింగ్‌ల ఆందోళనకు స్పందించి రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు బ్రిజ్ భూషణ్ శరన్‌సింగ్ పై ఫోక్స్ చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని, తక్షణమే రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కర్నూలులో కూడా క్రీడాకారిణిల వేధింపులు అధికమయ్యాయని అన్నారు. సర్టిఫికేట్‌లు ఇస్తామని ఇండ్లకు తీసుకుని వెళ్లి వారిని వాడుకోవడం , బాలికలను బండ్లపై తిప్పదం , ఒక క్రీడా సంఘ నేత చేస్తున్నట్టు సమాచారం ఉందని తెలిపారు. వారి పైన కూడా డిఎస్ఎ స్పందించి చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఎండి.ఆనంద్ బాబు, డివైఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి శిరీష, జిల్లా అధ్యక్షులు రాఘవేంద్ర కర్నూలు న్యూ సిటీ మండల కార్యదర్శులు హుస్సేన్ బాషా, యు.ప్రకాష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు శంకర్, నాయకులు హరికిషన్, మధు, ఐద్వా జిల్లా నాయకులు అమీనా నగర నాయకులు, సిఐటియు న్యూ సిటీ ఓల్డ్ సిటీ కార్యదర్శులు సిహెచ్ సాయి బాబా, విజయ్, జిల్లా నాయకులు గోపాల్, రాముడు, సుధాకరప్ప, ఎస్ఎఫ్ఐ నగర అధ్యక్షులు అమర్ పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న ప్రజాసంఘాల నాయకులు

అడుగడుగునా వినతుల వెల్లువ

- మంత్రాలయంలో లోకేష్ యువగళం
- నేడు ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి

ప్రజాశక్తి-మంత్రాలయం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 82వ రోజు మంత్రాలయం మండలంలో సాగింది. మాధవరం శివారు విడిది కేంద్రం నుంచి ప్రారంభమైన పాదయాత్రకు దారిపొడవునా జనం నీరాజనాలు పట్టారు. మాధవరం గ్రామస్తులు యువనేతను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. మాధవరం సమీపాన పాదయాత్ర చేస్తుండగా తారసపడిన వలసకూలీలను యువనేత లోకేష్ కలిశారు. వలసకూలీల కష్టం చూస్తుంటే గుండె తరుక్కుపోతోందని యువనేత నారా లోకేష్ భావోద్వేగానికి గురయ్యారు. టిడిపి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులకు నీరిచ్చి వలసలను నివారిస్తామని భరోసా ఇచ్చారు. స్థానికంగానే ఉపాధి దొరికే మార్గాలు చూపుతామని, వలస కష్టాలు లేకుండా చేస్తామని, పల్లె కన్నీరు తుడుస్తామని లోకేష్ భరోసా ఇచ్చారు.పాదయాత్ర దారిలో మహిళా రైతు సిద్దా లింగమ్మ యువనేత లోకేష్‌ను కలిసి టమోటా పంటను చూపి గోడు వెళ్లబోసుకుంది. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళా రైతులను ఆదుకుంటామని తెలిపారు. అనంతరం రాయచూర్ సర్కిల్, చెట్నీహల్లి మీదుగా పాదయాత్ర మంత్రాలయం చేరుకుంది. మంత్రాలయంలో లోకేష్‌కు అపూర్వస్వాగతం లభించింది. మంత్రాలయం ఎబోడ్ హోటల్ వద్ద బిసిలతో ముఖాముఖి సమావేశమై వారి సమస్యలు తెలుసుకున్నారు. లోకేష్ మాట్లాడుతూ ఆధార్ కార్డు మాదిరిగానే బిసిలకు శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు జారీచేస్తామన్నారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం బిసిలపై అడ్డగోలుగా కేసులు పెడుతోంది, ఎవరూ భయపడాల్సిన పనిలేదని, నమ్మిన సిద్ధాంతాల కోసం అందరూ కలసికట్టుగా పోరాడాలని పిలుపునిచ్చారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే గొర్రెల కాపరులను ఆదుకుంటామని, కనకదాసు జయంతి రాష్ట్ర పండుగగా నిర్వహిస్తామని తెలిపారు. మధ్యాహ్నం భోజన విరామానంతరం పాదయాత్ర కొనసాగించిన యువనేత మంత్రాలయం శ్రీరాఘవేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మంత్రాలయం శివార్లలో విడిది కేంద్రానికి చేరుకుంది. గురువారం మొత్తంగా 13.6 కిలోమీటర్లు పాదయాత్ర సాగింది. శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి యాత్ర ప్రవేశించనుంది. పాదయాత్రలో మాజీ కేంద్ర మంత్రి కోట్ల జయసూర్యప్రకాశ్ రెడ్డి, మాజీ మంత్రి భూమా అఖిలప్రియ, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్‌రెడ్డి, టిడిపి మంత్రాలయం నియోజకవర్గ ఇంఛార్జి ప్యాలకుర్తి తిక్కారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బిటి నాయుడు, తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పి.దివాకర్ రెడ్డి పాల్గొన్నారు. శుక్రవారం ఎమ్మిగనూరు నియోజకవర్గంలోకి యువగళం పాదయాత్ర ప్రవేశించనుంది.

ప్రజలకు అభివాదం చేస్తున్న నారా లోకేష్

యువతతో మాట్లాడుతున్న లోకేష్

ప్రచార భేరిలో మాట్లాడుతున్న గౌస్‌దేశాయి

మతోన్మాద బిజెపిని సాగనంపుదాం

- సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి

ప్రజాశక్తి-కర్నూలు కార్పొరేషన్

మతోన్మాద బిజెపిని ఓడించి భారత దేశాన్ని కాపాడుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి ప్రజలను కోరారు. సిపిఎం, సిపిఐ పార్టీల ఆధ్వర్యంలో ప్రచార భేరి మండి బజార్ నుండి కడక్‌పుర, బనగానపల్లి హోటల్, మాసం బాషా దర్గా, రంగరాజు వీధి, బేకార్‌కట్టా వరకు ప్రచార కార్యక్రమం నిర్వహించి అక్కడ ముగించారు. అబ్దుల్ దేశాయ్ అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్‌దేశాయి, సిపిఎం ఓల్డ్ సిటీ కార్యదర్శి ఎం.రాజశేఖర్, సిపిఎం జిల్లా నాయకులు గురుశేఖర్ మాట్లాడారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులు, దళిత క్రైస్తవులు, ముస్లిం మైనార్టీల పైన బిజెపి దాని అనుబంధ సంఘాలైన సంఘ్ పరివార్, ఆర్ఎస్ఎస్, బజరంగ్ దళ్ కార్యకర్తల దాడులు పెరిగాయని అన్నారు. నూతన విద్యా విధానం పేరుతో డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్య పుస్తకాల నుండి తొలగించడం బిజెపి మూర్ఖత్వానికి నిదర్శనమని అన్నారు. సైన్స్ అభివృద్ధి చెందుతున్న ఈ దేశంలో మూఢవిశ్వాసాలని, జ్యోతిష్య శాస్త్రాలను పాఠ్యాంశాలలో చేర్చడం విడ్డూరంగా ఉందని వాపోయారు. బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగ వ్యవస్థలను ఒక్కొక్కటిగా ధ్వంసం చేస్తూ, రాజ్యాంగాన్ని సమూలంగా మార్పు చేసే పనిలో బిజెపి నిమగ్నమై ఉందని విమర్శించారు. రాజ్యాంగంలోని కీలక వ్యవస్థలలో ఇప్పటికే బిజెపి అనుయాయులని నియమించుకున్నదని తెలిపారు. అందులో భాగంగానే న్యాయవ్యవస్థలో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పులు వచ్చిన దాఖలాలు అనేకం ఉన్నాయన్నారు. ఎన్నికల వ్యవస్థలో కూడా బిజెపి అనియాయులను నియమించుకోవడం వల్ల ఈ మధ్యకాలంలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాలలో అనేక అక్రమాలకు పాల్పడ్డారని బిజెపి వ్యవహారంపై నిప్పులు చెరిగారు. గుజరాత్ అల్లర్లలో మారణకాండకు పాల్పడిన వ్యక్తులపై చర్యలు తీసుకున్న ఐపిఎస్ అధికారి ఇప్పటికీ జైల్లో మగ్గడం మనకందరికీ తెలిసిన విషయమే. తప్పులు చేసి జైలుకు వెళ్లి శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు సత్ప్రవర్తనతో ఉన్న ఖైదీలను ఆగస్టు 15న విడుదల చేసే ఆనవాయితీ భారతదేశంలో ఉంది. కానీ బిల్ కీస్ బాను కుటుంబంపై దుర్మార్గంగా వ్యవహరించి హత్యలు చేసిన వ్యక్తులను ఈ మధ్యకాలంలో సత్ప్రవర్తన పేరుతో విడుదల చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. సిపిఎం నగరకార్యదర్శి వర్గ సభ్యులు ఎం.విజయ్, షరీఫ్, కె.రామకృష్ణ, నగర కమిటీ సభ్యులు మాబాష పాల్గొన్నారు.

సాగునీటి ప్రాజెక్టులపై వైసిపి నిర్లక్ష్యం

- రాయలసీమ ప్రాజెక్టు పేరుతో ద్రోహం - మాప్రాంత అభివృద్దే ప్రధాన లక్ష్యం - ప్రజాశక్తితో డాక్టర్ బివి.జయనాగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-ఎమ్మిగనూరు

'సాగునీటి ప్రాజెక్టును వైసిపి ప్రభుత్వం నిర్లక్షం చేసింది. అప్పర్‌తుంగ ప్రాజెక్టు గురించి మాట్లాడని ముఖ్యమంత్రి, వైసిపి ఎంపిలు, ఎమ్మెల్యేలు రాయలసీమ ప్రాజెక్టు పేరుతో ఈ ప్రాంతానికి ద్రోహం చేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు గెలిపిస్తే సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణాలు పూర్తి చేస్తాం. ఆర్‌డిఎస్, గాజులదిన్నె, హౌసింగ్, రోడ్లు తదితర అభివృద్ధి కార్యక్రమాలపై కేంద్రీకరిస్తాం. మాతండ్రి మాజీ మంత్రి బివి.మోహన్‌రెడ్డి ఆశయాల సాధనలో భాగంగా మా ప్రాంత అభివృద్దే లక్ష్యంగా పని చేస్తాను.' అని ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ బివి.జయనాగేశ్వర్‌రెడ్డి (బివిజెఆర్) అన్నారు. టిడిపి జాతీయ యువనాయకుడు నారాలోకేష్ యువగళం పాదయాత్ర నియోజక వర్గంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ప్రజాశక్తితో ముఖాముఖి మాట్లాడారు.

ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రధాన సమస్యలు ఏమిటి?.

బివిజెఆర్: ప్రధానంగాసాగు, తాగునీటి సమస్య. దీంతో ఇక్కడి ప్రజలు ఎక్కువగా వలసలు పోతారు. వలసలు నిర్మించేందుకు టిడిపి ప్రభుత్వ హయాంలో ఆర్‌డిఎస్ రైట్ కెనాల్ నిర్మాణానికి రూ.1881 కోట్లు మంజూరు చేయించాం. టెండర్లు కూడా పిలిచాం. తాగునీటి సమస్య పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని లక్షమంది జనాభాకు తాగునీరు అందేలా రెండో ఎస్ఎస్ ట్యాంకుకు ప్రతిపాదన చేశాం. రూ.146 కోట్లతో ఎమ్మిగనూరుకు గాజుల దిన్నె నీటికోసం టెండర్లు పిలిచి పనులు మొదలు పెట్టాం. రివర్స్‌టెండర్ల పేరుతో పనులు ఆపేశారు. టిడ్కో భవనాలు నిర్మిస్తే వైసిపి రంగులు వేసుకున్నారు. ప్రస్తుత ఎమ్మెల్యే కేశవరెడ్డి నాలుగు సార్లు ఎమ్మెల్యే అయ్యాడు ఆయన సొంతూరుకు రోడ్డు వేయించుకోలేని పరిస్థితి. మొదటి సారి గెలిచిన నేను నియోజకవర్గంలో 90 శాతం పనులు చేయించాను. అయినా ఓడిపోయాను. అండర్‌గ్రౌండ్ డ్రెయినేజీ లేదు. నందవరంలో తాగునీటికోసం ఎనిమిదికోట్లు కేటాయించి పూర్తి చేస్తే దానిని మేంటెనెన్స్‌కు నిధులు కేటాయించలేని దుస్థితి. మాజీ మంత్రి బివి.మోహన్‌రెడ్డి హయాంలో గురురాఘవేంద్ర ఎత్తిపోతల ప్రాజెక్టు పూర్తి చేశారు. దానికి విద్యుత్ సరఫరా చేయలేదని పరిస్థితి ఉంది. గాజులదిన్నె ప్రాజెక్టు ఎత్తు పెంచి అవినీతికి కక్కుర్తిపడి నీటి మునక గ్రామాలకు పరిహారం ఇవ్వలేని పరిస్థితి. నాలుగు టిఎంసిల చిన్నప్రాజెక్టుకు ఒక మీటరు ఎత్తు ఎందుకుపెంచారని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. వాల్మీకులకు కమ్యూనిహాలుకు రూ.నాలుగు కోట్లు కేటాయిస్తే సకాలంలో పనులు చేయక నిధులు వెనక్కు వెళ్లాయి. టెక్స్‌టైల్ పార్కుకు 100 ఎకరాలు కేటాయిస్తే దానిని వైసిపి ఎమ్మెల్యే ఆయన అనుచరులు రియల్‌ఎస్టేట్ వ్యాపారానికి ఉపయోగించుకున్నారు.

మీరు ఎమ్మెల్యేగా గెలిస్తే ఎలాంటి అభివృద్ధి పనులు చేస్తారు?

బివిజెఆర్ : పెండింగు ప్రాజుక్టులను పూర్తి చేస్తాం. గాజులదిన్నె, ఆర్‌డిఎస్ రైట్ కెనాల్ పనులు చేస్తాం. తుంగభద్ర నుంచి నీరు సముద్రం పాలవుతుంది. నిలువ చేసుకునే రిజర్వాయర్ లేక ప్రజలు వలసలు పోతున్నారు. కర్ణాటకలో నీరు జలచౌర్యం జరుగుతుంది. అరికడుతాం. ఎల్ఎల్‌సి ఆధునీకరణ చేస్తాం. గుండ్రేవుల ప్రాజెక్టు నిర్మిస్తాం. రాయసీమ ప్రాజెక్టు పేరుతో వైసిపి ప్రభుత్వం రాయలసీమ ప్రజలకు ద్రోహం చేస్తుంది. కర్నూలు, అనంతపురం జిల్లాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదు. నెల్లూరు, చిత్తూరు జిల్లాలకు నీరు వెళ్తుంది. అప్పర్‌భద్ర నిర్మిస్తే జరిగే నష్టంపై ముఖ్యమంత్రి, ఎంపీలు, ఎమ్మెల్యేలు మాట్లాడటం లేదు.

చంద్రబాబు పర్యటనతో రాష్ట్రంలో చర్చజరిగింది. నారాలోకేష్ పర్యటనకు ఎలాంటి ఏర్పాటు చేస్తున్నారు?

బివిజెఆర్ : నారాలోకేష్ పర్యటన ఎమ్మిగనూరు నియోజకర్గంలో మూడు రోజుల పాటు సాగుతుంది. చంద్రబాబు నాయుడు పర్యటన రికార్డును బ్రేక్ చేసి రాష్ట్రంలో జర్చ జరిగేలా జనసమీకరణ చేస్తాం. విజయవంతం చేస్తాం. అన్ని వృత్తుల వారితో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తాం.

మీరు ఎవరి ప్రోత్సాహంతో రాజకీయాల్లోకి వచ్చారు?

బివిజెఆర్: మెడికల్ సైన్స్ హైదరాబాద్ డెక్కన్ కాలేజీలో 2003-04లో మెడిషన్ ఎంబిబిఎస్ పూర్తి చేశాను. పిజిలో చేరాను. మానాన్న అనారోగ్యం కారణాల వలన రాజకీయాల్లో 2010లో వచ్చాను. 2012లో క్రియాశీల రాజకీయాల్లోకి వచ్చాను. ఉప ఎన్నికలు వచ్చాయి. 2013నుంచి14 వరకు చిన్నివయస్సు 31ఏళ్లకే ఎమ్మెల్యే నయ్యాను. 2019లో రెండో సారి పోటీ చేసి ఓడిపోయాను.

రాజకీయంగా మీలక్ష్యం ఏమిటి? మీకిష్టమైన రాజకీయ నాయకులు ఎవరు?

బివిజెఆర్: వైద్యవృత్తి కంటే రాజకీయంగా విస్తృతంగా సేవ చేసే అవకాశం వచ్చింది. రాజకీయంగా మాప్రాంత అభివృద్దే ప్రధాన లక్ష్యం. మాస్వగ్రామం ఉలిందకొండ వదలవద్దని మాతండ్రి చెప్పారు. ఆయన తలపెట్టిన అభివృద్ధి కార్యక్రమాలు చేసి ఎమ్మినూరును మరో కోనసీమగా మార్చాలనే కర్తవ్యంగా పెట్టుకున్నాను. జగన్ రావడంతో అభివృద్ధికి బ్రేక్ పడింది. చంద్రబాబు ముఖ్యమంత్రి అయితే అభివృద్ధి చేసి చూపిస్తా. ఇటీవల చేపట్టిన రాష్ట్రానికి ఇదేంఖర్మ కార్యక్రమంలో 60 శాతం నిర్వహించాం. రాష్ట్రంలో ప్రథమస్థానంలో ఉందని చంద్రబాబు నాయుడు అభినందించారు. నాకు ఇష్టమైన నాయకులు నందమూరి తారకరావు, మాతండ్రి బివి.మోహన్‌రెడ్డి, చంద్రబాబునాయుడు.

బ్యాంకులకు కష్టమర్లే ఆధారం

పెద్ద బ్యాంకులతో పోటీ పడుతున్న ఎపిజిబి
ఎపిజిబి చైర్మన్ రాకేష్ కష్యప్

ప్రజాశక్తి-తుగ్గలి

ప్రస్తుత పరిస్థితిలలో కష్టమర్లే బ్యాంకుల మనుగడకు ఆధారమవుతున్నారని కష్టమర్లు లేకుంటే బ్యాంకులు లేవని, పెద్ద పెద్ద బ్యాంకులతో ఎపిజిబి పోటీ పడుతుందని ఆబ్యాంకు చైర్మన్ రాకేష్ కష్యప్ తెలిపారు. గురువారం తుగ్గలి మండలం జొన్నగిరిలో కొత్తగా నిర్మించిన ఎపిజిబి బ్యాంకును ఆయన ప్రారంభి ంచారు. ఎపిజిబి చైర్మన్ రాకేష్ మాట్లా డుతూ పెద్ద పెద్ద బ్యాంకులలో లేని తక్కువ వడ్డీ ఎపిజిబిలో ఉందన్నారు. అందుకే రైతులు, పొదుపు మహిళలు ఎక్కువగా ఈ బ్యాంకులలోనే రుణాలతో పాటు లావాదేవీలు ఎక్కువగా జరుపుతున్నారున్నారు. వ్యక్తి గత డిపాజిట్ అధిక వడ్డీ పొంది అవకాశం ఎపిజిబి కల్పిస్తుందన్నారు. జీవన్ జోతి, ఇన్సూరెన్స్, సురక్ష తదితర వాటన్నిటిని ఎపిజిబి కల్పిస్తుందన్నారు. ఇప్పటికే జొన్నగిరి బ్యాంకులో 127 కోట్ల టర్న్ అవర్ జరుగుతుందన్నారు. ఈ సంవత్సరం లక్ష్యంగా 150 కోట్లు దాటే అవ కాశం ఉందన్నారు. ఎపిజిబి రీజనల్ కోఆర్డినేటర్ రమణ, జొన్నగిరి బ్రాంచ్ మే నేజర్ లోకేష్, బిల్డింగ్ ఓనర్ అనిల్, సిపిఎం నాయకులు భాస్కర్‌రెడ్డి, రైతు సం ఘం నాయకులు కొండారెడ్డి, వివిధ గ్రామాలకు చెందిన ఖాతాదారులు పాల్గొ న్నారు. ఎపిజిపి చైర్మన్‌ను జొన్నగిరి ఎపిజిబి సిబ్బంది ఘనంగా సన్మానించారు.

మాట్లాడుతున్న ఎపిజిబి చైర్మన్ రాకేష్

ఇంటర్ ఫలితాలలో శ్రీ గాయత్రి జయకేతనం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

ఇంటర్ ప్రథమ, ద్వితీయ సం వత్సరం పరీక్షా ఫలితాలలో శ్రీ గాయత్రి విద్యా సంస్థలకు చెందిన విద్యార్థులు విజయభేరి మోగించారని ప్రిన్సిపల్స్ వాసుబాబు, పెద్దరసూల్ పేర్కొన్నారు. ఇంటర్మీడియేట్ ఫలితాలలో తమ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారన్నారు. జూనియర్ ఎంపిసి విభాగంలో 470 మార్కులకు గాను ఎ.పి.చరణ్ సాయిరెడ్డి 464, బైపిసి విభాగంలో బి.ఉషా వర్ణోర 440 మార్కులకు గాను 431, యం.సంధ్య 431, సీనియర్ ఎం.పి.సి1000 మార్కులకు కె.లక్ష్మి నవ్య 983, కె.అనుష 983, బై.పి.సి విభాగంలో డి. స్నేహ 980 మార్కులు సాధించుకున్నారు. విద్యార్థుల విజయానికి కారకులైన అధ్యాపకులకు , తల్లిదండ్రులను అభినందించారు.



ఉపాధి పనులు కల్పించలేరా?

12 మండలాల్లో పురోగతి కరువు
కలెక్టర్ సృజన అసంతృప్తి
డ్వామా, డిఆర్‌డిఎ ఇతర శాఖలపై సమీక్ష

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్ :

జిల్లాలో 12 మండలాల్లో నిర్దేశించిన లక్ష్యంలో 50 శాతం కంటే తక్కువ పనులు కల్పించారని, జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సజన తీవ్ర అసంతప్తి ని వ్యక్తం చేశారు.. వెనుకబడిన జిల్లాలో వేసవికాలంలో కూడా ఉపాధి పనులు కల్పించకపోతే ఎలా? అంటూ అధికారులను ప్రశ్నించారు. గురువారం కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పంచాయతీ రాజ్, డ్వామా, ఆర్డబ్ల్యూఎస్, డిఆర్‌డిఎ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 110, 120 శాతం చేయాల్సింది పోయి నిర్దేశించిన లక్ష్యాలు కూడా సాధించలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. గత సంవత్సరంతో పోలిస్తే ఈ సంవత్సరం టార్గెట్ తక్కువగా ఇచ్చినప్పటికీ కూడా లక్ష్యాన్ని సాధించలేక పోయారన్నారు. ముఖ్యంగా 50 శాతం కంటే తక్కువగా 12 మండలాలు ఉన్నాయని, అందులో హాలహర్వి 24 శాతం, నందవరం 35.89 శాతం, చిప్పగిరి 37.17 శాతం మాత్రమే ప నులు కల్పించారని, ఎందుకు పనులు కల్పించడంలేదని సంబంధిత ఎపిడి లను ప్రశ్నిం చారు. వెల్దుర్తి, పత్తికొండ తదితర మండలాల్లో చేయగా లేనిది మీరెందుకు చేయలేరని కలెక్టర్ అధికారులను నిలదీశారు. ఏవేవో కారణాలు చెప్పకండని, లక్ష్యం మేరకు పనులు కల్పించకపోతే ఏపిడి లు, ఎంపిడిఓలపై చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు. ఎన్ఎంఎంఎస్ యాప్‌లో లేబర్ అటెండెన్స్‌కు సంబంధించి వెల్దుర్తి, ఎమ్మిగనూరు, సి.బెలగల్ మండలాల్లో 70 శాతం లోపే ఉండడంతో వచ్చే వారం లోపు 95 శాతం కంటే తక్కువ అటెండెన్స్ నమోదు అయితే సంబంధిత ఎంపిడిఒలు, ఎపిడిలకు వేతనాలు నిలుపుదల చేస్తామని కలెక్టర్ హెచ్చరించారు.ఎస్‌సి, ఎస్‌టిలకు జాబ్ కార్డుల జారీలో కూడా కొన్ని మండలాలు వెనుకబడి ఉండటంపై కలెక్టర్ సంబంధిత ఎపిడిలపై అసహనం వ్యక్తం చేశారు. చిప్పగిరి, గూడూరు, నంద వరం, పెద్ద కడుబూరు మండలాలు ఎస్సీలకు, చిప్పగిరి, గోనెగండ్ల, పెద్దకడుబూరు మండలాలు ఎస్టీలకు అతి తక్కువ జాబ్ కార్డులు మంజూరు చేశారని, ఆ మండలాలకు వెళ్ళి ఎస్సీ,ఎస్టీ లకు లక్ష్యం మేరకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ పనుల్లో మహిళలు మాత్రమే ఎక్కువ వస్తున్నారని, పురుషులు ఎందుకు రావడం లేదని, పురుషులు కూడా వచ్చే విధంగా చర్యలు తీసుకుని, సామాజిక మార్పు దిశగా ఒకింత దృష్టి పెట్టాలని కలెక్టర్ సూచించారు.. అభివద్ధి పనులకు సంబంధించి ఈ నెలలో 20 శాతం టార్గెట్ ఇవ్వగా, తొమ్మిది శాతమే పూర్తి చేశారన్నారు, పంచాయతీ రాజ్ ఎఇలు, డ్వామా ఎపిడిలు సమన్వయం పనిచేసి పురోగతి సాధించేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీరాజ్ ఎస్ఇ సుబ్రమణ్యం ను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అమృత్ సరోవర్ కి సంబంధించి పెండింగ్‌లో ఉన్న 24 పనులను త్వరితగతిన చేయించాలని ఆదేశించారు. ప్లాంటేషన్ కోసం వచ్చే గురువారం నాటికి భూమిని గుర్తించాలని సూచించారు. ఉపాధి హామీ కింద అన్నీ డీసిల్టింగ్ పనులే కాకుండా ఇతర పను లను కూడా చేపట్టాలని కలెక్టర్ డ్వామా పిడి అమర్ నాథ్‌రెడ్డికి సూచించారు. హౌసింగ్‌కు సంబంధించి ఇళ్లు మంజూరైన ఎస్ హెచ్ జి సభ్యుల్లో 39 వేలకు గాను 28 వేల మందికి రుణాలు మంజూరయ్యాయని, మిగిలిన 11 వేల మందికి కూడా రుణాలు మంజూరు చేయించా లన్నారు. తడకనపల్లిలోనూ, ఆదోని ఏరియా అభివృద్ధిలో భాగంగా అస్పరి, పత్తికొండ, తుగ్గలి , గోనేగండ్లలో కూడా సోలార్ డ్రైయర్స్ ఏర్పాటుకు తగిన చర్యలు తీసు కుంటున్నామని డిఆర్‌డిఎ పిడి జిల్లా కలెక్టర్‌కు వివరిం చారు. గ్రీన్ కో సంస్థ ద్వారా వీటిని స్పాన్సర్ చేయి స్తానని కలెక్టర్ ఎస్ఇ నాగేశ్వరరావుకు సూచించారు. పంచాయతీ రాజ్, డ్వామా, డిఆర్‌డిఎ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శ్రీశ్రీ సాహిత్యం- సమాజం పై ప్రభావం పై వ్యాసరచన పోటీలు

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్ : సుందరయ్య స్ఫూర్తి కేంద్రం ఆధ్వర్యంలో శ్రీశ్రీ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు శ్రీశ్రీ సాహిత్యం- సమాజంపై ప్రభావం అనే అంశం పైన వ్యాసరచన పోటీలను డిగ్రీ కాలేజీలలో వ్యాసరచన పోటీలను నిర్వహించారు. శ్రీశ్రీ చిత్రపటానికి సిల్వర్ జూబ్లీ కాలేజీలో తెలుగు అధ్యాపకులు ఇందిరమ్మ, ఫాతిమాబి, వెంకటలక్ష్మి సెయింట్ జోసఫ్ డిగ్రీ మహిళ కాలేజీలో తెలుగు అధ్యాపకురాలు ఇందిరమ్మ పూలమాల వేసారు. సభలో సుందరయ్య స్ఫూర్తి కేంద్రం నాయకులు జి.మధు, శ్రీ శ్రీ జయంతి ఉత్సవ నిర్వాహకులు ప్రమోద్ చక్రవర్తి, ఎస్ఎఫ్ఐ నగర కార్యదర్శి సాయి మాట్లాడారు. తెలుగు సాహిత్యంలో శ్రీశ్రీ ఒక వరవడిని సృష్టించారని అన్నారు. ప్రజల జీవిత వృత్తాంతంగా తన కవితలను, కథలను, గేయాలను ప్రజలకు అందించిన గొప్ప కవి అని కొనియాడారు. శ్రీశ్రీ కవితలను నేటి యువత తప్పక చదవాలని వాటి ద్వారా స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు.

శ్రీశ్రీకి నివాళి అర్పిస్తున్న నిర్వాహకులు

మహేశ్వరయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పిస్తున్న బాలశౌరి

నిఖార్సైన కవి మహేశ్వరయ్య

ప్రజాశక్తి-కర్నూలు కల్చరల్

తెలుగు సాహిత్యంలో కవిత్వాన్ని, కథల్ని రాసి విశిష్టమైన సాహిత్యసేవ చేసిన నిఖార్సైన కవి మహేశ్వరయ్య అని వక్తలు కొనియాడారు. సాహితీ స్రవంతి కర్నూలు శాఖ ఆధ్వర్యంలో నగరంలోని టిజివి కళాక్షేత్రంలో గురువారం సాయంత్రం మహేశ్వరయ్య ద్వితీయ వర్ధంతి సభ నిర్వహించారు. సభకు నగర ప్రధానకార్యదర్శి ఆవులచక్రపాణి యాదవ్ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. సాహితీస్రవంతి జిల్లా సహాయ కార్యదర్శి గానే కాక ప్రభుత్వ తెలుగు ఉపాధ్యాయుడుగా విశిష్టసేవలందించి గొప్ప గురు వుగా మహేశ్వరయ్యకు సమాజంలో స్థానం ఉందన్నారు. ఆయన చేసిన సేవలను వక్తలు కొనియాడారు. సభలో సాహితీస్రవంతి రాష్ట్ర అధ్యక్షులు కెంగార మోహన్, రాష్ట్ర కార్యదర్శి జంధ్యాల రఘుబాబు, కవులు డాక్టర్ బాలశౌరి, డాక్టర్ మల్లెపోగు వెంకట లక్ష్మమ్మ, మారుతీ పౌరోహితం, ఎంపి. బసవరాజు, డి.అయ్యన్న, విజయులు తనగల, పెరికల రంగస్వామి, జెఎన్.శేషయ్య, పఠాన్ సుల్తాన్ ఖాన్ , నాగేశ్వరచారి పాల్గొన్నారు.

జర్నలిస్టుల అక్రిడిటేషన్ కోసం దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

2023-2024 సంవత్సరాలకు కర్నూలు జిల్లాలోని పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసేందుకు శుక్రవారం నుండి ఆన్ లైన్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా మీడియా అక్రిడిటేషన్ కమిటీ చైర్మన్ డాక్టర్ జి.సజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఐఅండ్‌పిఆర్ వెబ్‌సైట్‌ను అందుబాటులో ఉంచామన్నారు. ప్రభుత్వం క్రొత్తగా అక్రిడిటేషన్ కార్డుల మంజూరు కొరకు జిఒ నెంబర్ 38ని 2023 మార్చి 30నజారీ చేసినందున, జర్నలిస్టులు తమ వివరాలతో పాటు యాజమాన్యాల సిఫారసు లేఖ, పాస్ పోర్టు సైజ్ ఫోటో, అవసరమైన డాక్యుమెంట్లు పిడిఎఫ్ ఫార్మాట్‌లో ఆన్‌లైన్‌లో అప్ లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. వివరాలు అన్నీ లేకుంటే అక్రిడిటేషన్ మంజూరు కాదని వివరించారు.

గ్రామ సమస్యలపై మహిళా పోలీసులు
క్రియాశీలకంగా వ్యవహరించాలి
- డిఐజి సెంథిల్ కుమార్

ఫోటో : - మహిళా పోలీసులతో మాట్లాడుతున్న డిఐజి, ఎస్పీ

ప్రజాశక్తి - గోనెగండ్ల

గ్రామాల్లోని సమస్యలు, నేరాలపై సచివాలయ మహిళా పోలీసుల అవగాహన కలిగి ఉండి క్రియాశీలకంగా వ్యవహరించాలని కర్నూలు రేంజ్ డిఐజి సెంథిల్ కుమార్, ఎస్పీ కృష్ణ కాంత్ తెలిపారు. గురువారం గోనెగండ్ల పోలీసు స్టేషన్‌ను వారు సందర్శించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్ఐ ఎం.తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఘనంగా స్వాగతం పలికి గౌరవ వందనం సమర్పించారు. సచివాలయ మహిళా పోలీసులతో వారు మాటామంతి నిర్వహించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామాల్లోని సమస్యలు, నేరాలపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండి క్రియాశీలకంగా వ్యవహరించాలని వారికి సూచనలు చేశారు. అనంతరం పోలీసు స్టేషన్ నిర్వహణను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డి, ఎఎస్ఐ తిమ్మారెడ్డి పాల్గొన్నారు.

అక్కడే పరిష్కరించండి
- దరఖాస్తులను జిల్లాకు రానివ్వద్దు - ఎస్ఎస్ఎ పిఒ వేణుగోపాల్

ప్రజాశక్తి - చిప్పగిరి

మండల అధికారులతో పరిష్కారమయ్యే దరఖాస్తులను కూడా కలెక్టరేట్ స్పందనకు పంపిస్తున్నారని, అలా జరగకుండా చూసుకునే బాధ్యత మండల అధికారులపై ఉందని ప్రత్యేకాధికారి, సమగ్ర శిక్ష పిఒ డాక్టర్ కె.వేణుగోపాల్ సూచించారు. గురువారం మండలంలోని బెల్డోన గ్రామంలో తహశీల్దార్ లక్ష్మీనారాయణ, ఎంపిడిఒ సుధాకర్ రాజు ఆధ్వర్యంలో పర్యటించారు. సచివాలయ కార్యాలయంలో అధికారుల పనితీరును, స్పందనను నిర్వహిస్తున్నారా, లేదా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో నాడు-నేడు ద్వారా జరిగే పనులను, అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ, బాలింతలకు, పిల్లలకు పౌష్టికాహారం ఎలా అందిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జగనన్న కాలనీలో పర్యటించి ఇల్లు కట్టుకోలేని లబ్ధిదారులకు తహశీల్దార్ ద్వారా నోటీస్ అందించాలని కోరారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రభుత్వం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని తెలిపారు. జగనన్న కాలనీలో ఇంటి పట్టాలు పొందినవారు తప్పనిసరిగా ఇంటి నిర్మాణాలు చేపట్టే విధంగా ప్రతి అధికారీ అవగాహన కల్పించాలని చెప్పారు. అనంతరం మండల కార్యాలయంలో మండల అధికారులతో సమావేశం నిర్వహించారు. సర్పంచులు సావిత్రి, పురుషోత్తం, ఇఒఆర్‌డి సంజన్న, ఎంఇఒ మస్తాన్ రావు, పిఆర్ ఎఇ చోళ రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామనీలా, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ప్రసూన, సిహెచ్ఒ వెంకటేశ్వర్లు, హౌసింగ్ అధికారి భవ్య, పంచాయతీ కార్యదర్శులు నరేంద్ర, రామాంజిని పాల్గొన్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయండి
- వామపక్ష నాయకులు

ప్రజాశక్తి - దేవనకొండ

ఈనెల 29న దేవనకొండలో జరిగే బహిరంగ సభను జయప్రదం చేయాలని వామపక్ష నాయకులు కోరారు. గురువారం స్థానిక సిపిఐ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి.వీరశేఖర్, సిపిఐ మండల కార్యదర్శి ఎమ్.నరసరావు మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను నిరసిస్తూ ఈనెల 14 నుంచి ప్రచార భేరి నిర్వహించినట్లు తెలిపారు. ముగింపు నేపథ్యంలో దేవనకొండలో ఈనెల 29న సాయంత్రం 4 గంటలకు నిర్వహిస్తున్న ముగింపు సభను విజయవంతం చేయాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఉమ్మడి వామపక్షాల ఆధ్వర్యంలో ప్రజా పాదయాత్ర నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇందులో భాగంగా ముందుగా బస్టాండ్ దగ్గర నుంచి దేవనకొండలోని సెంటర్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం బహిరంగ సభ ఉంటుందని, ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి డి.గౌస్ దేశాయి, సిపిఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య పాల్గొంటారని చెప్పారు. అన్ని గ్రామాల నుంచి హాజరై విజయవంతం చేయాలని కోరారు. వామపక్ష నాయకులు నెట్టేకల్, వెంకటేశ్వర్లు, మాధవకృష్ణ, రవి, సుల్తాన్, కోదండ, కిరణ్, మస్తాన్, రామాంజనేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న వామపక్ష నాయకులు

ఏ హామీనీ నెరవేర్చలేదు

- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు వెంకటేశులు
- మోడీ ప్రభుత్వం అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ప్రచారభేరి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తొమ్మిదేళ్ల పరిపాలనలో ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీనీ నెరవేర్చకపోగా ప్రజలపై నిత్యం భారాలు వేయడమే పనిగా పెట్టుకుందని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు కె.వెంకటేశులు విమర్శించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా గురువారం సిపిఎం, సిపిఐ ఆధ్వర్యంలో ప్రచార భేరి నిర్వహించారు. సంతేకుడ్లూరు, బలాదూరు, ఎడవల్లి, పెద్దహరివాణం గ్రామాల్లో ప్రచార భేరి సాగింది. ఈ సందర్భంగా వెంకటేశులు, సిపిఎం మండల కార్యదర్శి కె.లింగన్న మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించాల్సిన అవసరం ఉందని తెలిపారు. నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరలు, ఎరువుల ధరలు, పురుగు మందులు ధరలు, జిఎస్‌టి పేరుతో ప్రజలపై భారాలు వేస్తోందని చెప్పారు. ఈ రకంగా ప్రజలను దోచుకోవడమే పనిగా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తోందని తెలిపారు. మరోపక్క కార్పొరేట్లకు రూ.లక్షల కోట్లు ధారాదత్తం చేస్తూ దేశాన్ని అప్పుల్లో ముంచుతోందని మండిపడ్డారు. ఈనెల 30న ఆదోనిలో పాత బస్టాండ్ ఆవరణంలో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభను జయప్రదం చేయాలని కోరారు. సిపిఎం మండల నాయకులు తిక్కప్ప, లక్ష్మన్న, శాఖ కార్యదర్శి పరమేష్, సిపిఎం నాయకులు నాగరాజు, రామలింగప్ప, రామప్ప, కాలింగప్ప, అయ్యన్న, నరసప్ప, ఏలియా పాల్గొన్నారు.

పెద్దకడబూరు మండలం హెచ్.మురవాణి, దొడ్డి మేకల గ్రామాల్లో ప్రచార భేరి నిర్వహించారు. సిపిఎం మండల కార్యదర్శి ఈడిగ తిక్కన్న గౌడ్, సిపిఐ మండల కార్యదర్శి వీరేష్, అయ్యప్ప, నాగేంద్ర, అయ్యన్న, రమేష్, శీను, వీరన్న, ఆంజనేయ, నరసప్ప, ఎంకోబు పాల్గొన్నారు.

ఆదోనిలో ప్రచార భేరి నిర్వహిస్తున్న వామపక్ష నాయకులు

పెద్దకడబూరులో...

యువగళానికి పెరుగుతున్న ఆదరణ
- టిడిపి రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి

ప్రజాశక్తి - చిప్పగిరి

టిడిపి జాతీయ కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్రకు ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ఆలూరు మాజీ ఇన్‌ఛార్జీ వైకుంఠం మల్లికార్జున చౌదరి తెలిపారు. గురువారం చిప్పగిరి టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఎల్లార్తిలోని దర్గాలో తందూరి కార్యక్రమం నిర్వహించారు. టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా వైకుంఠం మల్లికార్జున చౌదరి పాల్గొని దర్గాలోని స్వాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రభుత్వం తీసుకుంటున్న అనాలోచిత నిర్ణయాలతో ప్రజలు, అధికారులు విసుగు చెందుతున్నారని తెలిపారు. ఆ వ్యతిరేకత వల్లే ఈనాడు చంద్రబాబు ఎక్కడికి వెళ్లినా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని చెప్పారు. మాజీ ఎంపిపి రామచంద్ర నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు పాములు సన్నప్ప, భీమ లింగప్ప, మాజీ కన్వీనర్ కిష్టప్ప, తిమ్మయ్య, మాజీ ఎంపిటిసి భాస్కర్, దూదేకుల ఛైర్మన్ సాలీ సాహెబ్, లాయర్ ప్రవీణ్, గౌతం, శివలింగ, అమరేష్, గుర్రం హరి, జహీర్ పాల్గొన్నారు.

ఎల్లార్తిలోని దర్గాను దర్శించుకున్న వైకుంఠం మల్లికార్జున చౌదరి, టిడిపి కన్వీనర్ లాయర్ షేక్షావలీ

యంత్ర సేవా రైతులకు వరం
- వైసిపి నాయకులు సీతారామిరెడ్డి
- వైఎస్ఆర్ యంత్ర సేవ పథకం కింద ట్రాక్టర్ పంపిణీ

ట్రాక్టర్‌ను అందజేస్తున్న నాయకులు

ప్రజాశక్తి - మంత్రాలయం

యంత్ర సేవా పథకం రైతులకు వరంగా మారిందని వైసిపి నాయకులు వై.సీతారామిరెడ్డి తెలిపారు. మంత్రాలయంలోని మంచాల-2 ఆర్‌బికె కేంద్రంలోని శ్రీరాఘవేంద్ర స్వామి రైతు మిత్ర గ్రూపునకు వైఎస్ఆర్ యంత్ర సేవా పథకం కింద ట్రాక్టర్ మంజూరయింది. మంజూరైన ట్రాక్టర్‌ను రైతులు రాఘవేంద్ర, బసవరాజు రూ.7.89 లక్షలకు గాను రూ.3.08 లక్షలు సబ్సిడీ పోగా మిగతా నగదుకు 50 శాతం కెడిసిసి బ్యాంకు రుణం ద్వారా రైతు చెల్లించారు. మంజూరైన ట్రాక్టర్‌ను గురువారం మండలంలోని రాంపురం గ్రామంలో వైసిపి నాయకులు సీతారామిరెడ్డి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేశారు. అంతకు ముందు అధికారులకు రైతులు పూలమాలలు వేసి సన్మానించారు. వైసిపి మండల అధ్యక్షులు జి.భీమిరెడ్డి, ఇన్‌ఛార్జీ/వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, ఎఒ జీరా గణేష్, ఎఇఒ నరసింహుడు పాల్గొన్నారు.

దీక్ష శిబిరానికి టిడిపి మద్దతు

ప్రజాశక్తి - ఆదోని

కులవృత్తిని కాపాడాలంటూ నాయీ బ్రాహ్మణులు చేస్తున్న రిలే దీక్షకు టిడిపి నాయకులు సంఘీభావం తెలిపారు. గురువారం టిడిపి ఆదోని ఇన్‌ఛార్జీ, మాజీ ఎమ్మెల్యే కె.మీనాక్షి నాయుడు ఆదేశాల మేరకు టిడిపి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.భూపాల్ చౌదరి ఆధ్వర్యంలో శిబిరాన్ని సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కుల వృత్తిని ఇతర మత, కులస్తులు చేయడం వల్ల ఆ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వారు ఆదాయం కోల్పోయే ప్రమాదం ఉందని తెలిపారు. మోడరన్ సెలూన్ షాపులను, ఇతర కుల, మతస్తులు నిర్వహిస్తున్న షాపులను విరమించుకోవాలని నాయీ బ్రాహ్మణ సేవా సంఘం నాయకులు ఈరన్న డిమాండ్ చేశారు. టిడిపి నాయకులు బుద్ధారెడ్డి, మల్లికార్జున ఉన్నారు.



మద్దతు తెలుపుతున్న భూపాల్ చౌదరి

మిరపను పరిశీలిస్తున్న ఎఒ

ఆరిన పంటను ఇంటికి తెచ్చుకోవాలి
- మిరపను పరిశీలించిన ఎఒ వరప్రసాద్

ప్రజాశక్తి - పెద్దకడబూరు

బాగా ఆరిన పంటను ఇంటికి తెచ్చుకోవాలని ఎఒ వరప్రసాద్ తెలిపారు. గురువారం మండలంలోని గ్రామ శివారులోని కల్లాల్లో ఆరబెట్టిన ఎండు మిరపను ఎఒ వరప్రసాద్, పెద్దకడబూరు గ్రామ వ్యవసాయ సహాయకులు ఎం.శ్వేత, రైతులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎఒ మాట్లాడారు. ఇంకా వారం రోజుల వరకు వాతావరణం మేఘావృతమై ఉంటుందని తెలిపారు. బాగా ఆరిన పంటను ఇంటి వద్దకు తెచ్చుకోవాలని సూచించారు. సరిగ్గా ఆరని పంటలు ఉంటే టార్పాన్లు సిద్ధంగా ఉంచుకొని పంటలు కాపాడుకోవాలని తెలిపారు. వరి ధాన్యం ఎక్కడైనా తడిసినట్లయితే మొలకలు రాకుండా అవసరమైతే లీటర్ నీటికి 5 గ్రాములు కలిపిన ఉప్పు ద్రవణం చల్లుకోవాలని సూచించారు.

ఘనంగా భగీరథ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - దేవనకొండ

మండలంలోని తెర్నేకల్ గ్రామంలో గురువారం భగీరథ మహర్షి జయంతి వేడుకలను సగర కులస్తులు ఘనంగా నిర్వహించారు. భగీరథ మహర్షి విగ్రహానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సగర సోదరులు మాట్లాడారు. అందరూ కలిసికట్టుగా ఉండాలని, ఎన్ని ప్రభుత్వాలు వచ్చినా ఉప్పర/సగర కులాన్ని గుర్తించకపోవడం దారుణమని తెలిపారు. అందరం కలిసికట్టుగా సమస్యలు పరిష్కరించుకోవాలని కోరారు. సగర కులాన్ని గుర్తించే పాలక ప్రభుత్వాలకు మద్దతు తెలుపుతామన్నారు.

ఇంటర్‌లో 'అక్షరశ్రీ' ప్రతిభ

ప్రజాశక్తి - ఆదోని

పట్టణంలోని అక్షరశ్రీ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాల్లో ప్రతిభ చాటారు. సీనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో ఉమ్మి సిఫా 990/1000, సీనియర్ బైపిసిలో షేక్ ఉమ్మి సిఫా 982/1000, సీనియర్ ఎంఇసి విభాగంలో విద్యశ్రీ 970/1000 మార్కులు సాధించారు. జూనియర్ ఇంటర్ ఎంపిసి విభాగంలో మహ్మద్ సనావాజ్ 464/470, బైపిసి విభాగంలో ఇందు 431/440 మార్కులు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ మేఘనాథ్ రెడ్డి తెలిపారు. నారాయణ జూనియర్ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఫలితాల్లో బైపిసి విభాగంలో ఎం.మనీష్ 987/1000, ఎంపిసిలో కె.లక్ష్మి 985/1000, జూనియర్ ఇంటర్ బైపిసిలో సాయి రక్షిత 459, ఎంపిసి విభాగంలో తేజస్వి 455 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపల్ దేవేంద్ర తెలిపారు.

ఇంటింటికీ సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి
- విద్యార్థులతో ముచ్చటించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

రాష్ట్రంలో వైసిపి హయాంలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందిస్తోందిన ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్ రెడ్డి తెలిపారు. గురువారం నాలుగో రోజు మండలంలోని సంతేకుడ్లూరు, బలాదూరు, ఎడవల్లి గ్రామాల్లో 'గడపగడప మన ప్రభుత్వం' నిర్వహించారు. సంతేకుడ్లూరు ఎస్సీ కాలనీలోని ఎస్సీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో ముచ్చటించారు. కొంతసేపు ఎమ్మెల్యే ఉపాధ్యాయులుగా విద్యార్థులకు పాఠాలు చెప్పారు. అనంతరం అక్కడ జరుగుతున్న నాడు-నేడు పనుల గురించి ఆరా తీశారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బలాదూరు గ్రామంలో నూతనంగా చేపట్టిన తాగునీటి పైపులైన్ ద్వారా నూతన కుళాయిలకు పూజలు చేశారు. ఎంపిడిఒ గీతావాణి, మార్కెట్ యార్డు వైస్ ఛైర్మన్ కామాక్షి తిమ్మప్ప, ఆయా కార్పొరేషన్ల డైరెక్టర్లు మంజుల, రేణుక, మున్సిపల్ ఛైర్మన్ బోయ శాంత, సర్పంచి ధనలక్ష్మి, ఎంపిటిసి కనకమ్మ, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ నాగ మల్లయ్య, ఇఒఆర్‌డి జనార్ధన్, హౌసింగ్ బోర్డు అధికారి తిక్కన్న, వైసిపి మహిళా నాయకులు శ్రీలక్ష్మి కల్పవల్లి, వైసిపి సీనియర్ నాయకులు ప్రతాపరెడ్డి, బడాయి పంపాపతి, గోవర్ధన్ రెడ్డి, విఆర్ఒ చిన్న ఈరన్న, ఇస్వి ఎస్ఐ విజయలక్ష్మి పాల్గొన్నారు.

విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సాయిప్రసాద్ రెడ్డి

ఉరుకుందలో ముగిసిన వేలం పాటలు

ప్రజాశక్తి - కౌతాళం

మండలంలోని శ్రీనరసింహ ఉరుకుంద ఈరన్న స్వామి దేవస్థానంలో ఆదోని ఎండోమెంట్ అధికారి ఆధ్వర్యంలో దేవాలయ సహాయ కమిషనర్ రామాంజనేయులు ఆన్‌లైన్ టెండర్లు, బహిరంగ వేలం, షీల్డ్ టెండర్లను గురువారం నిర్వహించారు. ప్రింటింగ్‌కు సంబంధించి ఇద్దరు షీల్డ్ టెండర్లు వేయగా శుభలేఖ కార్డ్స్, గురు బృందావన్ గ్రాఫిక్స్ తక్కువ కోడ్ వేసి దక్కించుకున్నారు. వంట చెరకు సరఫరాకు ఇద్దరు టెండర్ వేయగా కె.రామాచారి రూ.6500లకు దక్కించుకున్నారు. కె.మనోహర్ రూ.6800లకు టెండర్ వేశారు. సెల్‌ఫోన్లు, లగేజీల కోసం ఇద్దరు టెండర్ వేశారు. పి.లక్ష్మీ రూ.4,59,410లకు దక్కించుకున్నారు. క్లాతింగ్ మెటీరియల్స్ కోసం నాగార్జున, శశి లక్ష్మీ, అపూర్వ శారీస్, సుస్మిత శారీస్ టెండర్ వేశారు. పూలు, పూలదండలు సరఫరా కోసం టి.రాఘవేంద్ర రూ.1550లకు దక్కించుకున్నారు. అన్నదానానికి కూరగాయలు సరఫరా చేసేందుకు జె.వన్నప్ప దక్కించుకున్నారు. అగర్‌బత్తీలు స్టాల్ కోసం ఆన్‌లైన్ ద్వారా ఎంకె.సోయా ప్రోటీన్ ఫార్ములాస్ దక్కించుకున్నారు. దేవస్థాన గోశాలకు విచ్చేసిన భక్తులకు వరి గడ్డి, పచ్చి గడ్డి, బెల్లం సప్లయి చేసేందుకు జె.ఈరమ్మ రూ.35,100 దక్కించుకున్నారు. దేవస్థానం భూములను సంవత్సర కాలానికి కె.నరసన్న 1.58 విస్తీర్ణం రూ.5200, కె.రామన్న గౌడ్ 2.67 విస్తీర్ణం రూ.23 వేలు, చాకలి ఉసేని 1.13 విస్తీర్ణం రూ.3500 షీల్డ్ టెండర్ ద్వారా బిడ్‌ను నమోదు చేసుకున్నారు. వీరి వివరాలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని అధికారులు తెలిపారు. ఆలయ ప్రధాన అర్చకులు ఈరప్ప స్వామి, పర్యవేక్షకులు వెంకటేష్, సీనియర్ అసిస్టెంట్లు కిరణ్ పాల్గొన్నారు.

ఉరుకుందలో వేలం పాటలు నిర్వహిస్తున్న అధికారులు

విద్యుత్‌ను వృథా చేయరాదు...

- మున్సిపల్ కమిషనర్ రఘునాథ్‌రెడ్డి

ప్రజాశక్తి - ఆదోని

భవిష్యత్తు తరాలకు కొరత రాకుండా విద్యుత్ వినియోగంలో మెళకువలు తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని మున్సిపల్ కమిషనర్ రఘునాథ్ రెడ్డి తెలిపారు. గురువారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ సంస్థ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడారు. ఆదోని పట్టణంలో తాగునీటి సరఫరా, వీధిలైట్లకు విద్యుత్‌ను వాడే సమయంలో సమయపాలన పాటించాలని తెలిపారు. అనవసరంగా మోటార్లు స్టార్ట్, పగటిపూట విద్యుత్ దీపాలు వెలగడం వల్ల వృథా అవుతోందని చెప్పారు. విద్యుత్‌ను పొదుపుగా వినియోగించుకోవాలని సూచించారు. విద్యుత్ వినియోగంపై మున్సిపల్ కార్యాలయం, పంప్ హౌస్ సిబ్బంది, స్ట్రీట్ లైటింగ్ సిబ్బంది, కమ్యూనిటీ సెక్రటరీలు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మున్సిపల్ ఇంజినీరు నాగభూషణం రెడ్డి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు వెంకట చలపతి రెడ్డి, రాజు, అసిస్టెంట్ ఇంజినీర్లు కృపాకర్, రాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

ఉద్యోగులకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్

విజయకేతనం చూపుతున్న నోబుల్ ఒకేషనల్ కళాశాల విద్యార్థులు

ఇంటర్ ఫలితాల్లో 'నోబుల్' ప్రభంజనం

ప్రజాశక్తి - ఆదోని

రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఇంటర్ ఫలితాల్లో నోబుల్ ఒకేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాలో మొదటి స్థానంలో నిలిచి ప్రభంజనం సృష్టించారని కరస్పాండెంట్ సంకటి దేవదానం తెలిపారు. గురువారం పట్టణంలోని కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. ద్వితీయ సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో హెచ్.ఇసాక్ 932/1000, సి.అఖిల్ 925/1000, డి.కార్తీక్ 925/1000, ఎంపి.రంగస్వామి 900/1000, నర్సింగ్‌లో బి.శ్రావణి 925/1000, బిడి.అనిత 913/1000, ఎం.స్ఫూర్తి 908/1000, ఫిజియోథెరపీలో ఎం.మాధవి లత 890/1000, ఎం.వినయ్ కుమార్ 803/1000 మార్కులు సాధించారన్నారు. అలాగే ప్రథమ సంవత్సరం మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్‌లో కెఎం.బిందు 483/500, టి.అంజలి ప్రియ 454/500, వి.మేఘన 450/500, హెచ్.తబ్సుం 447/500, నర్సింగ్‌లో, జి.చిన్నారి 447/500, యు.సుజాత 438/500, సమీరా భాను 437/500, కె.నజ్రీర్ భాను 437/500, ఫిజియోథెరపీలో బి.ధరణి 427/500, పి.చందన 405/500, మార్కులు సాధించారని తెలిపారు. జిల్లా మొదటి స్థానంలో నిలిపేందుకు కృషి చేసిన కళాశాల సిబ్బందికి, సహకరించిన విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. కళాశాల ప్రిన్సిపల్ అబ్దుల్ బాష, అధ్యాపకులు మోనా పరమగీతం, డాక్టర్ సలోమి, డాక్టర్ ఖాలిక్, రాజా రంగా, వీరేష్, ఎఒ బి.దినకర్, ఎస్.సౌజన్య, విజయ కుమారి పాల్గొన్నారు.

వసతి గృహంలో మెరిసిన విద్యార్థి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

విద్యార్థిని అభినందిస్తున్న విశ్వనాథరెడ్డి

ప్రభుత్వ బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో వసతి పొందుతున్న పెద్దహరివాణం గ్రామానికి చెందిన ఎస్.కళింగ ఇంటర్ ఫలితాల్లో ఎంపిసి విభాగంలో 983/1000 మార్కులు సాధించినటుల వసతి గృహ సంక్షేమ అధికారి సి.విశ్వనాథ రెడ్డి తెలిపారు. గురువారం ఆయన మాట్లాడారు. పదో తరగతి వరకు గ్రామీణ ప్రాంతాల్లో చదివినా ఇంటర్‌లో అత్యధిక మార్కులు రావడం ఆనందంగా ఉందన్నారు. వసతి గృహంలో స్టడీ అవర్ పెట్టడం, ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు సరైన పద్ధతిలో అవకాశాలను ఉపయోగించుకోవాలని, విద్యార్థి చదువు కోసం తగిన ఆర్థిక సహాయం అందిస్తామని చెప్పారు. మరో విద్యార్థి జి.సింహాద్రి సిఇసి గ్రూపులో 893/1000, ఎంపిసి గ్రూపులో కార్తీక్ 873/1000 మార్కులు సాధించినట్లు తెలిపారు.

ఇంటర్ ఫలితాల్లో 'మోడల్' ప్రతిభ

ప్రజాశక్తి - పెద్దకడబూరు

ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాల్లో మండలంలోని ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఎంపిసి విభాగంలో కెజి.మల్లికార్జున 432 మార్కులు, బి.శ్రావణి 425, బైపిసి విభాగంలో కెజి.గీతాంజలి 400, యు.గాయత్రి 398 మార్కులతో పాఠశాల టాపర్లుగా నిలిచారు. ఆదర్శ పాఠశాలలో మొత్తం 83 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 37 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. అలాగే ఈఏడాది కొత్తగా కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రారంభమైంది. 9 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఒకే ఒక్కరు ఉత్తీర్ణత సాధించారు. వై.లలిత 308 మార్కులు సాధించారు. ఇక్కడ ప్రత్యేకాధికారిని విద్యా బోధనపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

'నేషనల్' విజయ దుందుభి

ప్రజాశక్తి - ఆదోని

ఇంటర్మీడియట్ ఫలితాల్లో నేషనల్ జూనియర్ కళాశాల విద్యార్థులు విజయ దుందుభి మోగించారని కళాశాల కరస్పాండెట్ గోపాల్ రెడ్డి తెలిపారు. గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఆయన మాట్లాడారు. సీనియర్ ఎంపిసిలో పి.సింధు 925/1000, వైష్ణవ మంధన 923/1000, సీనియర్ సిఇఒ (తెమీ)లో తహేరాబీ 905/1000, సీనియర్ ఎంఇసిలో సుబానజీ రావు 882/1000 సాధించారని తెలిపారు. జూనియర్ ఎంపిసిలో లక్ష్మీ నరసింహ 393/470, జూనియర్ సిఇసిలో(ఇమీ)లో మాహేశ్వరి 387/500, పుష్పావతి, 380/500 మార్కులు సాధించినట్లు చెప్పారు. ఉత్తమ ఫలితాల సాధనకు సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రిన్సిపల్ ఫణిశేఖర్, కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో
బాలికలే టాపర్లు

ప్రజాశక్తి - గోనెగండ్ల

ఇంటర్మీడియట్ ఫలితాల్లో మండలవ్యాప్తంగా బాలికలు అత్యధిక మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. ఉత్తీర్ణత సాధించినప్పటికీ అత్యధిక మార్కులు సాధించడంలో బాలురు ప్రతేడాది బాలికల కంటే వెనుకబడి పోతున్నారు. ఎపి మోడల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరంలో 92 మంది పరీక్షలకు హాజరుకాగా 43 మంది ఉత్తీర్ణత సాధించారు. బోయ జయంతి 949, పి.సుమతి 937, జి.అఖిల 915, బి.రియాజ్ 913 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో 109 మంది పరీక్షలకు హాజరుకాగా 49 మంది ఉత్తీర్ణత సాధించారు. ఎం.శ్రావణి బైపిసిలో 401 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం ఫలితాల్లో బైపిసిలో కె.అఖిల 381 మార్కులు సాధించారు. ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో చిన్ని తాయమ్మ బైపిసి 914 మార్కులు, ఎం.హీన 851 మార్కులు సాధించారు.



బేతంచెర్ల సర్కిల్ రోడ్డులో రాస్తారోకో కార్యక్రమం నిర్వహిస్తున్న సిఐటియు నాయకులు

బిజెపికి పాలించే అర్హత లేదు..

- 2024 ఎన్నికల్లో చిత్తుగా ఓడించండి..
- ఢిల్లీ పీఠం మీద కూర్చునే హక్కు లేదు..
- ప్రచార భేరి ముగింపు బహిరంగ సభలో సిపిఎం, సిపిఐ

మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కె.ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి-నంద్యాల కలెక్టరేట్

దేశంలో ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను దోచి పెడుతున్న ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలోని బిజెపికి దేశాన్ని పాలించే అర్హత లేదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. ప్రభాకర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద బిజెపిని సాగనంపుదాం.. దేశాన్ని కాపాడుకుందాం.. బిజెపి ప్రజావ్యతిరేక విధానాలపై ప్రచార భేరి ముగింపు సందర్భంగా గురువారం సిపిఎం, సిపిఐ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కె. ప్రభాకర్ రెడ్డి, ముప్పాళ నాగేశ్వరావు, సిపిఎం రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మిలు ముఖ్యతిధిగా పాల్గొన్నారు. బహిరంగ సభకు సిపిఎం పట్టణ కార్యదర్శి పుల్లానరసింహ, సిపిఐ పట్టణ కార్యదర్శి ప్రసాద్ అధ్యక్షత వహించారు.

కె.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేస్తుందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ చుట్టూ దొంగలు చేరారని విమర్శించారు. దేశ సంపాదనంతా అంబాని, ఆదానీలకు దోచి పెడుతున్నారని అన్నారు. నరేంద్ర మోడీ 2014 ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయలేదన్నారు. ధరలు తగ్గిస్తామని, కొత్త ఉద్యోగాలు వ్యవసాయ సంక్షోభం నుండి రైతులను కాపాడుతామని, నల్లధనాన్ని బయటకు తీసి అవినీతిని అరగడతామన్న నరేంద్ర మోడీ వాటిని విస్మరించాలన్నారు. 2019 ఎన్నికల్లో అభివద్ధిని వివరిస్తూ ఎన్నికలకు వెళ్లడానికి ధైర్యం లేక పుల్వామా బాల్‌కోట్ పాకిస్తాన్ ఇలాంటి దేశభక్తి వంటి భావోద్వేగాలను రెచ్చగొడుతూ అధికారంలోకి వచ్చారన్నారు. నరేంద్ర మోడీ నాటినుండి ప్రజాస్వామ్యాన్ని కూల్చివేస్తూ ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ ప్రజలపై దాడి చేస్తున్నారని విమర్శించారు. ఉత్తరప్రదేశ్ ఢిల్లీ రాజస్థాన్ లాంటి రాష్ట్రాల్లో ముస్లిం మైనార్టీల పైన దాడులు చేస్తున్నారని, ఇలాంటి బిజెపికి దేశాన్ని పాలించే నైతిక హక్కు లేదన్నారు.

ముప్పాల నాగేశ్వరావు మాట్లాడుతూ కేంద్రంలో బిజెపి సాగిస్తున్న విధ్వంసకర కార్పొరేట్ విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ ఎనిమిదేళ్ల కాలంలో రూపాయి విలువ తీవ్రంగా పడిపోయిందన్నారు. సంవత్సరానికి కోటి ఉద్యోగాలు రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని నరేంద్ర మోడీ మాట తప్పారన్నారు. దేశంలో ధరలు విపరీతంగా పెరిగిపోయి దేశంలో ఆర్థిక సంక్షోభం ఏర్పడే పరిస్థితి రానున్నదన్నారు. నరేంద్ర మోడీ ప్రభుత్వం రాష్ట్రంలోని విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రైవేట్ పురం చేయాలని చూస్తున్నారని ఆయన విమర్శించారు. సిపిఎం రాష్ట్ర నాయకురాలు ధనలక్ష్మి మాట్లాడుతూ బిజెపి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా నికరంగా పోరాడేది వామపక్ష పార్టీలేనన్నారు. దేశవ్యాప్తంగా వాపక్షాలు బిజెపి విధానాలకు వ్యతిరేకంగా ప్రచార కార్యక్రమం చేపట్టామన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ఒక హామీని కూడా మోడీ ప్రభుత్వం నెరవేర్చలేదన్నారు. రాబోయే ఎన్నికల్లో గెలవడం కోసం బిజెపి దేశభక్తి పేరుతో ముందుకొస్తుందన్నారు. దేశ చరిత్రను మార్చే ప్రయత్నం కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీవ్ర ప్రయత్నం చేస్తుంది అన్నారు రాష్ట్రానికి ప్రత్యేక హోదా తేవడంలో తెలుగుదేశం ప్రభుత్వం విఫలమైతే, వైసిపి అధినేత జగన్మోహన్ రెడ్డి తనకు 23 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రంలోని ప్రభుత్వాన్ని మెడలు వంచి ప్రత్యేక హోదా విభజన హామీలను తీసుకొస్తాని చెప్పి అధికారంలోకి వచ్చాక ఎంపీలు ఒకరికొకరు నరేంద్ర మోడీకి దాసోహం అంటున్నారని ఆమె విమర్శించారు. బహిరంగ సభలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రామాంజనేయులు, సిపిఎం జిల్లా కార్యదర్శి టి.రమేష్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్.రంగనాయుడు తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎ. నాగరాజు, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, మహమ్మద్ గౌస్, వెంకట లింగం, సిపిఎం సీనియర్ నాయకులు తోట మద్దులు, సిపిఐ నాయకులు శ్రీనివాసులు, నాగముని నాయుడు, చెన్నయ్య పాల్గొన్నారు.

బహిరంగ సభకు హాజరైన ప్రజలు, నాయకులు

బిజెపి ఎంపీని శిక్షించాలి

- సిఐటియు ఆధ్వర్యంలో రాస్తారోకో

ప్రజాశక్తి - డోన్

మహిళా క్రీడాకారుల పట్ల లైంగిక వేధింపులకు పాల్పడుతున్న రెజ్లర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్, బిజెపి ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్ సింగ్‌ను కఠినంగా శిక్షించాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. రెజ్లర్స్ క్రీడాకారుల పోరాటాలకు సంఘీభావంగా సిఐటియు, ఎఐకెఎస్, ఎఐఎడబ్ల్యూయు, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ అఖిల భారత కమిటీలు దేశవ్యాప్త నిరసనలకు ఇచ్చిన పిలుపులో భాగంగా గురువారం స్థానిక బేతంచెర్ల సర్కిల్ రోడ్డులో రాస్తారోకో చేపట్టారు. సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం, మండల, పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు, నక్కీ శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. న్యాయం జరిగే వరకు అథ్లెట్లకు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఈ దేశంలోని రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, మహిళలు అన్ని వర్గాల ప్రజలు క్రీడాకారుల గౌరవం కోసం, న్యాయం కోసం వారు చేసే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకుడు కొండన్న, సిఐటియు ఉపాధ్యక్షుడు నాగన్న, నాయకులు మహేష్, శేఖర్, మల్లికార్జున, మధు తదితరులు పాల్గొన్నారు.

రీ సర్వేను పూర్తి చేయండి

- రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి.సాయిప్రసాద్

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

గ్రామాల్లో చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర భూ పరిపాలన శాఖ ముఖ్య కార్యదర్శి జి. సాయి ప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు. గురువారం విజయవాడలోని సిసిఎల్ఏ కార్యాలయం నుంచి రీసర్వే ప్రగతిపై ఆయన జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రీ సర్వే పూర్తి చేసిన గ్రామాలలో వెబ్ ల్యాండ్ ప్రగతి, పాస్ పుస్తకాలు ప్రింటింగ్, హద్దురాళ్ళు పాతడం, జిసిపి మార్కింగ్, చెకింగ్ పాయింట్స్ గుర్తింపు, డ్రోన్ ఫ్లయింగ్, గ్రౌండ్ ట్రూతింగ్ నోటీసుల పంపిణీ, సెక్షన్ (13)నోటిఫికేషన్ల ప్రగతి తదితర అంశాలపై కలెక్టర్లతో ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీ సర్వే ప్రక్రియను నాణ్యతాప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ఓఆర్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్, వ్యాలిడేషన్ ప్రక్రియలను పూర్తి చేయాలన్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బౌండరీ కన్ఫర్మేషన్, ఏరియా వ్యాలీడేషన్లను, గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ ఓఆర్,13 నోటిఫికేషన్ తదితర ప్రక్రియల్లో పురోగతి కనిపించాలన్నారు. రోవర్ల ద్వారా హద్దురాళ్ల నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ మనజిర్ జిలాని సామూన్‌తో పాటు ఇంచార్జి డిఆర్ఓ కామేశ్వరరావు, ల్యాండ్ అండ్ సర్వే ఏడి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మల్లన్నను దర్శించుకున్న కేంద్ర మంత్రి

ప్రజాశక్తి - శ్రీశైలం

కేంద్ర మంత్రికి స్వాగతం పలుకుతున్న ఇఒ లవన్న తదితరులు

శ్రీశైల క్షేత్రంలోని భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లను కేంద్ర సోషల్ జస్టిస్, ఎంపవర్ శాఖ మంత్రి ప్రతిమ భౌమిక్ కుటుంబ సమేతంగా గురువారం దర్శించుకున్నారు. వీరు ఆలయ రాజగోపురం వద్దకు చేరుకోగానే దేవస్థానం కార్యనిర్వహణాధికారి లవన్న, ఆలయ అధికారులు, ఉభయ దేవాలయాల ప్రధాన అర్చకులు, వేద పండితులు సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికారు. అనంతరం ముందుగా వారు స్వామివారిని, ఆ తర్వాత అమ్మ వారిని ప్రత్యేకంగా దర్శించుకున్నారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలోనే వేద ఆశీర్వచనం మండపంలో వేద పండితులు ఆశీర్వచనం పలికారు. శేష వస్త్రాలను, ప్రసాదాలను, జ్ఞాపికను ఇఒ అందజేశారు.

నట్టేట ముంచిన నకిలీ 'వరి'

- నాలుగు మాసాలయినా పొట్టకు రాని వైనం
- ప్రభుత్వం ఆదుకోవాలి : బాధిత రైతులు

ప్రజాశక్తి - అవుకు

అవుకు మండలంలోని ఓబులాపురం, అవుకు గ్రామాల్లో రబీ సీజన్‌లో సాగు చేసిన వరి నాలుగు మాసాలయినా పొట్టకు రాకపోవడంతో నకిలీ విత్తనాలుగా తేలడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో పడ్డారు. విత్తనాలు విక్రయించిన దుకాణాదారుడి దృష్టికి రైతులు విషయం తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదు. మండలంలోని ఓబులంపల్లి, అవుకు గ్రామాల్లో సుమారు 75 నుంచి 80 మంది రైతులు రబీ సీజన్‌లో దాదాపు 400 ఎకరాల్లో వరి పంటను ఒకే రకానికి చెందిన విత్తనం సాగు చేశారు. విత్తనాలను కోవెలకుంట్ల పట్టణంలోని ఒక దుకాణంలో కొనుగోలు చేశారు. 25 కేజీల ప్యాకెట్ రూ.1020 ధరకు కొనుగోలు చేశారు. అయితే దుకాణం యజమాని బిల్లు ఇవ్వలేదని రైతులు తెలిపారు. విత్తనాలు వేసి నాలుగు నెలలు పూర్తి అయినా ఇంతవరకు ఏ ఒక్క కర్ర కూడా పొట్ట దశకు చేరలేదు. రోజులు గడుస్తున్నా వరి పైరుకు కంకి రాకపోవడంతో ఆందోళన చెందిన రైతులు దుకాణ యజమాని దగ్గరకు పోయి విషయం తెలపగా అతను ఏం మాత్రం పట్టించుకోలేదు. తాము 555 రకం విత్తనాలను ఇవ్వాలని కొనుగోలు చేసే సమయంలో అడిగామని, అయితే ఆ దుకాణ యజమాని ఏ రకం విత్తనాలు ఇచ్చాడో అంతుపట్టడం లేదని ఓబులాపురం గ్రామానికి చెందిన రైతులు మధు కుమార్, అక్షయ, గుర్రన్న, సుబ్బయ్య, లక్ష్మీరెడ్డి, దస్తగిరి, రాముడు, చిన్న బాలసుబ్బయ్య, మహేష్‌లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులు ఈ విషయాన్ని స్థానిక వైసిపి నాయకులు, దివంగత ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి పెద్ద కుమారుడు చల్లా విగ్నేశ్వర్ రెడ్డికి తెలపగా ఆయన వెంటనే స్పందించి రైతులకు తగిన న్యాయం చేస్తామని చెప్పారు. అనంతరం ఆయన బనగానపల్లె సిఐ మల్లికార్జున గుప్తాకు విషయాన్ని తెలిపి రైతులకు న్యాయం చేయాలని కోరారు.

వ్యవసాయ అధికారి ప్రసాద్ రావు వివరణ : ఓబులాపురం, అవుకు గ్రామాల్లో వరి పైరును సాగు చేసి నాలుగు మాసాలు దాటినా పొట్టకు రాలేదన్న విషయంపై పొలాలను పరిశీలించాం. వరి పైరకు కంకులు రాని మాట వాస్తవమే. ఈ పైరు ఏ రకం అన్న విషయం అర్థం కావటం లేదు. ఉన్నతాధికారులకు ఈ విషయాన్ని తెలిపాం. శాస్త్రవేత్తలను పిలుచుకువచ్చి వరి పైరును పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం.

కంకులు లేని వరి పైరును చూపిస్తున్న రైతులు

ఏపుగా పెరిగిన వరి పైరు

ఇంటర్‌లో తగ్గిన ఉతీర్ణత

- కస్తూరిభాలో ఒక్క విద్యార్థిని మాత్రమే పాస్

ప్రజాశక్తి - పగిడ్యాల

కార్పొరేట్ కళాశాలకు ధీటుగా, అంబేద్కర్ గురుకుల, మోడల్ కళశాలలో విద్యను బోధిస్తున్నామని చెప్పకోవడమే తప్ప చేతల్లో లేదని ఇంటర్ ఫలితాలను బట్టి విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఏడాదికేడాది ఉతీర్ణత శాతం తగ్గిపోతుందని విద్యార్థుల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. పగిడ్యాల మండలంలో ఇంటర్ మొదటి, రెండవ సంవత్సరం ఉతీర్ణత శాతం తగ్గింది.

పగిడ్యాల మండలంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బాలిక గురుకుల జూనియర్ కళశాల, మోడల్ జూనియర్ కళశాల, కస్తూరిభా జూనియర్ కళాశాలలు ఉన్నాయి. మొత్తం మొదటి సంవత్సరం 125 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కాగా 63 మంది పాసయ్యారు. రెండవ సంవత్సరం 127 మంది విద్యార్థులకు గాను 89 మంది ఉత్తీర్ణత సాధించారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురుకుల కళశాలలో మొదటి సంవత్సరం 74 మంది విద్యార్థులకు గాను 43 మంది, రెండవ సంవత్సరం 77 మందికి గాను 56 మంది పాసయ్యారు. మోడల్ కళశాలలో మొదటి సంవత్సరం 37 మందికి గాను 19 మంది, రెండవ సంవత్సరం 50 మందికి గాను 33 మంది పాసయ్యారు. కస్తూరిభా కళాశాలలో 2023-24 సంవత్సరం మొదటి సారిగా జూనియర్ కళశాల మొదటి సంవత్సరం క్లాసులు ప్రారంభం అయ్యాయి. అయితే 14 మంది విద్యార్థినీలకు గాను ఒక్కరు పాసయ్యారు. దీంతో ప్రభుత్వ కళశాలలో ఉత్తీర్ణత శాతం తగ్గిపోతుందని తల్లిదండ్రుల పేర్కొంటున్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గురకుల కళశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న లతశ్రీ ఎంపిసిలో 470కి 415, బైపిసిలో మేఘణ 440కి 427 మార్కులు సాధించింది. రెండవ సంవత్సరం ఎంపిసిలో శిరీష 952, బైపిసిలో రాణి 949 మార్కులు సాదించిందని ప్రిన్సిపల్ వెంకటరమణమ్మ తెలిపారు. మోడల్ కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి బానుప్రకాశ్ 437, బైపిసిలో సుకన్య 397, రెండవ సంవత్సరం ఎంపిసిలో శ్వేత 939, బైపిసిలో పూజిత 911, సిఇసిలో సంధ్య 865 మార్కులు సాధించారు. కస్తూరిభా కళాశాలలో మొదటి సంవత్సరం ఎంపిసి గాయిత్రీ 318 మార్కులు సాధించినట్లు ప్రిప్సపాల్ జరీనా తెలిపారు.

పగిడ్యాల కస్తూరిభా జూనియర్ కళాశాల

అకాల వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

- ఎపి రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి

ప్రజాశక్తి - నంద్యాల

అకాల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నంద్యాలలోని నరసింహ భవన్‌లో ఎపి రైతు సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు టి.రమేష్ కుమార్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ కార్యక్రమాల రిపోర్టును ప్రవేశపెట్టారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి బడ్జెట్ కేటాయింపులో మోసం చేశాయని విమర్శించారు.గత సంవత్సరం కంటే బడ్జెట్ కేటాయింపులు తగ్గించారని చెప్పారు. ఫలితంగా ఎరువుల ధరలు విపరీతంగా పెరిగి రైతులపై భారం పడుతుందన్నారు. ఎఫ్‌సిఐకి కేటాయించే నిధుల్లో కోత విధించడం వల్ల రైతుల పంటలు వరి, గోధుమ మద్దతు ధరలు అమలు చేయని పరిస్థితి ఏర్పడిందన్నారు. ధరల స్థిరీకరణ నిధులు కేటాయించకపోవడంతో మద్దతు ధరలు అందడం లేదని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల జరిగే నష్టాల నుండి రైతన్నను ఆదుకోవడం లేదన్నారు. పంటల బీమా సక్రమంగా అమలు చేయడం లేదని, ఫలితంగా రైతాంగం ఆత్మహత్యలు పెరుగుతున్నాయని చెప్పారు. విద్యుత్ మోటార్లకు మీటర్లు పెట్టే విధానానికి స్వస్తి పలకాలన్నారు. నేషనల్ హైవే రోడ్లు, ప్రాజెక్టుల వల్ల భూములు కోల్పోతున్న రైతాంగాన్ని ఆదుకోవడానికి 2013 భూ సేకరణ చట్టం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అకాల వర్షాల వల్ల మిరప, మొక్కజొన్న, అరటి, మామిడి, బత్తాయి, ఉల్లి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు నష్టపోయారని, ప్రభుత్వం తక్షణమే నష్టపరిహారం ఇచ్చి ఆదుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు రైతులతో కలిసి నిర్వహిస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా నాయకులు రామేశ్వరరావు, రామ చంద్రుడు, వెంకటేశ్వర్లు, సుబ్బరాయుడు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కె.ప్రభాకర్ రెడ్డి

మేడే ను జయప్రదం చేయండి : సిఐటియు

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రజా అనుకూల విధానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ప్రతి వాడలో కార్మికులు మేడే జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు వి.యేసురత్నం, పట్టణ కార్యదర్శి రామ్ నాయక్‌లు కోరారు. గురువారం పట్టణంలోని డాక్టర్ ఏ.ధనుంజయ మీటింగ్ హాల్‌లో సిఐటియు జనరల్ బాడీ సమావేశం అధ్యక్షులు రజాక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ కార్పొరేట్ విధానాలను, కార్మికులకు వ్యతిరేకంగా తెచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. నిత్యావసరాల ధరలను అదుపులో ఉంచాలని, 200 రోజులు ఉపాధి పనిదినాలు కల్పించి, రోజుకు రూ. 600 వేతనం చెల్లించి, మున్సిపల్ పట్టణాలలో కూడా ఉపాధి అమలు చేయాలన్నారు. సమావేశంలో సిఐటియు పట్టణ ఉపాధ్యక్షులు రణధీర్, నాయకులు మల్లయ్య, నాగరాజు, సద్దాం, శీను, శాంతి, రవణమ్మ, వరలక్ష్మి, మేరమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు. **బనగానపల్లె :** మేడేను విజయవంతం చేయాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సుంకయ్య కోరారు. పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో అనుబంధ సంఘాల ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని మేడేను జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి శివ బాలకృష్ణ, సిపిఐ నాయకులు పాల్గొన్నారు. **డోన్ :** మే 1 నుండి 7 వరకు జరిగే మేడే ఉత్సవాలను విజయవంతం చేయాలని ఐఎఫ్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రంగనాయకులు కార్మికులను, ప్రజలను కోరారు. మేడేకు సంబంధించి కరపత్రాలు విడుదల చేశారు. నాయకులు మునీంద్ర, కార్మికులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షుడు వి.యేసురత్నం

జాతీయ రహదారి అలైన్‌మెంట్‌ను మార్చాలి

- పేద రైతులను ఆదుకోవాలి
- రైతు సంఘం ఆధ్వర్యంలో కానాల, రైతు నగరం రైతులు ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి వినతి

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల నుండి జమ్మలమడుగు వరకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జాతీయ రహదారి నిర్మాణానికి అలైన్మెంట్‌ను మార్చి పేద రైతులను ఆదుకోవాలని ఎపి రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. జాతీయ రహదారి భూసేకరణకు అలైనమెంట్ మార్చి కానాల, రైతునగరం గ్రామాల పేద రైతులను ఆదుకోవాలని కోరుతూ ఎపి రైతు సంఘం జిల్లా నాయకులు గురువారం నంద్యాల ఎంపీ పోచ బ్రహ్మానంద రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎ.రాజశేఖర్ మాట్లాడుతూ రైతుల జీవనోపాధి కోసం ఉన్న కొద్దిపాటి భూమిని ప్రభుత్వం జాతీయ రహదారికి తీసుకోవడం వల్ల కుటుంబాలన్నీ వీధి పాలవుతాయని చెప్పారు. ఇప్పటికే నేషనల్ హైవే 44 నుండి రైతు నగరం గ్రామం వరకు ప్రభుత్వ భూమిలో 40 అడుగులు వెడల్పు గల రహదారి ఉందని, ఈ దారికి ఇరువైపులా జాతీయ రహదారి కోసం భూ సేకరణ చేయడం వల్ల పేద రైతులపై భారం తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వానికి కూడా భారం తగ్గుతుందని చెప్పారు. పేద రైతులపై దయవుంచి జాతీయ రహదారి అలైన్మెంట్‌ను మార్చాలని ఎంపీని కోరారు. ఎంపీ పోచా మాట్లాడుతూ ఇప్పటికే ఉన్నతాధికారులతో మాట్లాడానని, ప్రస్తుతం సర్వే పనులు జరగకుండా నిలుపుదల చేయించానని చెప్పారు. ప్రత్యామ్నాయ మార్గం కోసం ఉన్నతాధికారులతో చర్చిస్తున్నానని తెలిపారు. త్వరలోనే నేషనల్ హైవే అథారిటీ ఉన్నతాధికారులతో చర్చించి కేంద్ర ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి పేద రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారు. దీంతో రైతులందరూ ఎంపీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి టి.రామచంద్రుడు, రైతులు సుబ్బారావు, శంకర్రావు, రామ చిన్నమ్మ, మనోహర్, వెంకటేశ్వర్లు, లక్ష్మన్న, మధు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీకి వినతిపత్రం అందజేస్తున్న రైతు సంఘం నాయకులు

అన్న క్యాంటీన్‌ల తొలగింపు అన్యాయం

- టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి - డోన్

పేదలకు అన్నం పెట్టే అన్నా క్యాంటీన్‌లను సైతం వైసిపి ప్రభుత్వం తొలగించడం అన్యాయమని టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి విమర్శించారు. గురువారం డోన్ పట్టణంలో 26వ వార్డులో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం పట్టణ అధ్యక్షులు చాటకొండ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టిడిపి డోన్ నియోజకవర్గ అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి వలసల రామకృష్ణలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ధర్మవరం సుబ్బారెడ్డి మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం సంక్రాంతి కానుక, రంజాన్ తోఫా, క్రిస్మస్ కానుక లాంటి పేదలకు ఉపయోగపడే పథకాలను తొలగించిందన్నారు. వైసిపి చేసిన మోసాలను ప్రజలకు వివరించారు. వచ్చే ఎన్నికల్లో డోన్ నియోజకవర్గంలో టిడిపిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు. అనంతరం ప్రజల నుండి సమస్యలను అర్జీల రూపంలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గంధం శ్రీనివాసులు, సలహాదారుల కమిటీ నియోజకవర్గ అధ్యక్షులు మురళీకృష్ణ గౌడ్, జిల్లా అధికార ప్రతినిధి విజయ్ భట్, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు ప్రజావైద్యశాల బెస్త మల్లిఖార్జున, సమన్వయ కమిటీ పట్టణ చైర్మన్ ఆలా మల్లిఖార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి అబ్బిరెడ్డిపల్లె గోవిందు, మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, లారీల భాష, టైలర్ ఖాజా, తెలుగుయువత కమిటీ ప్రధాన కార్యదర్శి కేబుల్ కిరణ్, సింగిల్ విండో డైరెక్టర్ మధుసూదన్ రెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు రామాంజనేయులు, నాయకులు ప్రవీణ్ రెడ్డి, చికెన్ రాజు, ధను, బబ్లూ యాదవ్, నీలం ప్రభాకర్, బోయ వీరంజినేయలు, కేబుల్ మురళీ, షాషా, జీవన్, మెకానిక్ భాష, డాన్ శీను, వెంకటేష్ చౌదరి, అడ్వకేట్ ఆంజనేయులు గౌడ్, పాలరాజు, కరివేపాకు శ్రీరాములు, మునిస్వామి, జయరాముడు, అడ్వకేట్ కవీశ్వరుడు, శంకర్ గౌడ్, పుల్లయ్య గౌడ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఫోటో రైట్ అప్: వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అన్యాయాలపై ప్రజలకు వివరిస్తున్న డోన్ నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ధర్మవరం సుబ్బారెడ్డి

ప్రజాశక్తి
www.prajasakti.com

ఇంటర్ ఫలితాల్లో 'వెలాసిటీ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

జూనియర్ ఇంటర్ ఫలితాల్లో వెలాసిటీ కళాశాల విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించి ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ కె.శ్రీనివాస రావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎంపిసిలో ఎస్.ఏజాజ్ అహ్మద్ 459/470, సి.మృదుల రాయలు 459/470, పి.హరిణి 455/470 మార్కులు సాధించి కళాశాల టాపర్స్‌గా నిలిచారని తెలిపారు. అలాగే బైపిసిలో సుమయా తబసుం 430/440, ఎస్.నర్మదా 419/440, సిఇసిలో కె.మైథిలి 474 మార్కులు సాధించి టాపర్‌గా నిలిచారని చెప్పారు. కళాశాల ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే ఇంతటి అద్భుత ఫలితాలను సాధించిన విద్యార్థులను ఈ సందర్భంగా కళాశాల అకాడమిక్ డైరెక్టర్ కె.మాధవీలత అభినందించారు. 400 పైగా మార్కులు సాధించిన 30 మంది విద్యార్థులకు ఈ సందర్భంగా అభినందనలు తెలియచేశారు. ఇంతటి అద్భుత ఫలితాలు సాధించడానికి సహకరించిన అధ్యాపక బృందానికి కళాశాల ప్రిన్సిపల్ ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మృదుల రాయలు

నర్మద

అజీజ్ అహ్మద్

సుమయ తబసుం

కె.మైథిలి

నీట్ ర్యాంకర్‌కు సన్మానం

ప్రజాశక్తి- నంద్యాల కలెక్టరేట్

నీట్ పీజీలో 1368 ర్యాంకు సాధించిన దూదేకుల సుష్మాను నంద్యాల దూదేకుల సంఘం ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. మహానంది మండలం అల్లినగరం గ్రామానికి చెందిన ప్రముఖ ఆదర్శ రైతు, బిస్మిల్లా బోర్ వెల్స్ అధినేత మాబు హుస్సేన్ కుమార్తె సుష్మా నీట్ పీజీలో 1368 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా నంద్యాల దూదేకుల సంఘం అధ్యక్షులు వాసవి దస్తగిరి, ప్రధాన కార్యదర్శి ఆదాం సాహెబ్‌ల ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు డాక్టర్ పి బాబన్, రెడ్ క్రాస్ చైర్మన్ దస్తగిరి పర్ల, నంద్యాల సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీస్ బాలు, హుస్సేనప్ప, కోశాధికారి సోమశేఖర్, డాక్టర్ వినయ్, జెడ్ఎం అల్తాఫ్, మాజీ అధ్యక్షుడు కాసిం, మాజీ కార్యదర్శి డిడిజి దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

పేద మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - కోయిలకుంట్ల

పట్టణంలోని స్వామినగర్ కు చెందిన కన్నెలూరి రమేష్ భార్య కన్నెలూరి కుమారి గత నాలుగేళ్లుగా అనారోగ్యంతో బాధపడుతుండడంతో డాక్టర్ రామిరెడ్డి సేవా సమితి వ్యవస్థాపకులు డాక్టర్ రామిరెడ్డి తనవంతుగా రూ. 5 వేలు వైద్య ఖర్చులు కోసం ఆర్థికసాయం గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల కోసం తాను ఎల్లపుడు ముందుంటానన్నారు. కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు బందెల ఓబులేసు, సుబ్బారాయుడు, సరోజ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందిస్తున్న డాక్టర్ రామిరెడ్డి

ఇంటర్‌లో 'రావుస్' విజయ పరంపర..

ప్రజాశక్తి - నంద్యాల కలెక్టరేట్

ఇంటర్ ఫలితాలలో ఎంపిసి, బైపిసిలలో 1000కు 988 మార్కులతో సహా 980పైన 12 మంది రాష్ట్రస్థాయి మార్కులు సాధించి విజయ పరంపర కొనసాగించారని రావూస్ కళాశాల చైర్మన్ అప్పారావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థులు ఎస్.మదీనా 988, ఎస్.తహసీన్ 988తో పాటు మరి కొందరు విద్యార్థులు 986, 985, 985, 985, 983, 981, 980 మార్కులు సాధించినట్లు చెప్పారు. బైపిసిలో ఎస్.లిఖిత 982, ఎం.దివ్య మంజుల 979 మార్కులు సాధించారన్నారు. సిఇసిలో 948, 939, 936, 929, 903, 903 మార్కులు, ఎంఇసిలో 920, 900 మార్కులు సాధించి నంద్యాల జిల్లాలో రావుస్ విజయ పరంపరను కొనసాగించారని తెలిపారు. సీనియర్ ఇంటర్‌లో 900 మార్కులు పైన 195 మంది సాధించారని చెప్పారు. జూనియర్ ఎంపిసిలో 470 మార్కులకు గాను ఈ.సౌజన్య 462, జి.జగదీశ్వర్ రెడ్డి 461, ఇంకనూ 460, 460, 460, 460 నలుగురు విద్యార్థులతోపాటు 470కి 460 పైన ఆరుగురు విద్యార్థులు, 450 పైన 20 మంది సాధించారని తెలిపారు. బైపిసిలో 440కి యు.నందు కిషోర్ 430, కే అనూష 428తోపాటు 400 పైన 21 మంది, సిఇసిలో యు ఉదయ్ కుమార్ రెడ్డి 463, 456, 455, 452, 451 మార్కులు, 400 పైన 15 మంది, ఎంఇసిలో 500 మార్కులకు డిఎస్ జస్వికా 463 మార్కులతో అన్ని గ్రూపులలో అత్యధిక మార్కులు సాధించినట్లు చైర్మన్ తెలిపారు.

అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులతో కళాశాల చైర్మన్ అప్పారావు

ముస్లిం విద్యార్థులకు సన్మానం

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఇంటర్మీడియట్ ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన ముస్లిం విద్యార్థులను గురువారం స్థానిక అరుణోదయ పాఠశాలలో ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి అమీర్ భాష ఆధ్వర్యంలో మండల ప్రభుత్వ ఖాజీ మహమ్మద్ జాఫర్ సాధిక్, కర్నూలు మౌలానా డాక్టర్ ఖాజీ అబ్దుల్ మజీద్‌లు సన్మానించారు. విద్యార్థులను అభినందించి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా కర్నూలు మౌలానా మాట్లాడుతూ విద్యార్థులు పై చదువులలో కూడా మరింత రాణించి అటు కళాశాలకు, ఇటు గురువులకు, తల్లిదండ్రులకు, ఊరికు మంచి పేరు తీసుకొని రావాలని కోరారు. కెవి సుబ్బారెడ్డి కళాశాలలో జూనియర్ ఇంటర్ బైపిసిలో రసీదా 420 మార్కులు సాధించి టౌన్ టాపర్‌గా నిలిచింది. అలాగే ప్రజ్ఞా కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎంపిసిలో సొహల్ హుస్సేన్ 969, హుస్సేన్ తాహేరా 968, ఆసిన్ 966 మార్కులు సాధించారు. సీనియర్ బైపిసిలో హుస్సేన్ తహేరా 942, జూనియర్ బైపిసిలో ఆఫ్సన్ 407/440 మార్కులు సాధించి ప్రతిభ కనబరిచారు.

విద్యార్థిని అభినందిస్తున్న కర్నూల్ మౌలానా ఖాజీ అబ్దుల్ మజీద్

ఇంటర్ ఫలితాల్లో కెజిఆర్ విద్యార్థుల విజయకేతనం

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని కెజిఆర్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో అత్యంత ప్రతిభను కనబరిచినట్లు కరస్పాండెంట్ కంకర రామచంద్రారెడ్డి గురువారం తెలిపారు. ఇంటర్ రెండవ సంవత్సరంలో సీవీ సాయి, శ్రీ హర్షిత ఎంపీసీ ఇంగ్లీష్ మీడియంలో 988, బి చంద్రిక బైపిసిలో 979, ఎం.లిఖిత సీఈసీ తెలుగు మీడియంలో 905 మార్కులు సాధించినట్లు తెలిపారు. బి వంశీ సీఈసీ ఇంగ్లీష్ మీడియంలో 850, ఇంటర్ మొదటి సంవత్సరంలో పి.సన ఎంపిసి ఇంగ్లీష్ మీడియంలో 391/470, యస్ నవ్య బైపిసి ఇంగ్లీష్ మీడియంలో 414/440, యస్ లలిత సీఈసీ ఇంగ్లీష్ మీడియంలో 395/500, ఎం.శిరీష 395/500 అత్యధిక మార్పులు సాధించినట్లు చెప్పారు. అత్యధిక మార్పులు సాధించిన విద్యార్థులను కరస్పాండెంట్ రామచంద్రారెడ్డి, ప్రిన్సిపాల్ టివిఎస్ మూర్తి, అధ్యాపకులు అభినందించారు.

అత్యధిక మార్పులు సాధించిన కెజిఆర్ కళాశాల విద్యార్థులు

రోటరీ క్లబ్ ఫౌండర్ విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని రోటరీ క్లబ్ భవనంలో రోటరీ క్లబ్ ఫౌండర్ పౌల్ హరీష్ విగ్రహాన్ని సీనియర్ రోటరీయన్ బాగ్ సింగ్ పన్ను, రోటరీ క్లబ్ గవర్నర్ సతీష్ బాబు తదితరులు గురువారం ఆవిష్కరించారు. రోటరీ అధ్యక్షులు హరీష్ బాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఇంటర్మీడియట్లో అధిక మార్కులు సాధించిన ప్రజ్ఞా కళాశాల విద్యార్థులకు ప్రోత్సాహకాలు అందజేశారు. అలాగే పడకండ్ల ఉన్నత పాఠశాలకు చెందిన ఆరు మంది విద్యార్థినిలకు శబరిస్ సత్యం సహకారంతో డ్రెస్ మెటీరియల్స్‌ను అందించారు. అనంతరం పొట్టి శ్రీరాములు విగ్రహం దగ్గర ఏర్పాటు చేసిన మజ్జిగ వితరణ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ త్రివిక్రమ్, సాధు గోపాలకృష్ణ, రోటరీ క్లబ్ కార్యదర్శి దస్తగిరి రెడ్డి, శంకర్ రెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, ఎపిపి ప్రభాకర్ రెడ్డి, సుబ్బారెడ్డి, ప్రముఖ పారిశ్రామికవేత్త టిఎంసి వేణుగోపాల్, డాక్టర్ రామ సుబ్రహ్మణ్యం, రత్నరాజు, కెవి సుబ్బారెడ్డి, తాడేపల్లి సురేష్, ప్రజ్ఞ నరసింహారెడ్డి, గోపాలరావు, దుర్గాప్రసాద్, మల్లికార్జున మూర్తి, ఇన్నర్ వీల్ సభ్యులు కృష్ణవేణి ప్రియ, టిఎంసి వేణు కుటుంబ సభ్యులు, ప్రజ్ఞా కళాశాల స్కౌట్ విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రహావిష్కరణ చేస్తున్న దృశ్యం

ఇంటర్‌లో 'ప్రజ్ఞ' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

ఇంటర్ ఫలితాలలో పట్టణానికి చెందిన ప్రజ్ఞ జూనియర్ కళాశాల విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచారు. ప్రతిభ చాటిన విద్యార్థులను రోటరీ గవర్నర్ సతీష్ బాబు, సీనియర్ రొటేరియన్ బాగ్ సింగ్ పాను గురువారం స్థానిక రోటరీ భవనంలో అభినందించారు. సీనియర్ ఎంపిసిలో ప్రియాంక 980, శ్రీజ 973, జూనియర్ ఎంపిసిలో భార్గవ రెడ్డి 462/470, సోనియా 456/470, సిఇసిలో ప్రవల్లిక 482/500, సాయి కిషోర్ 478/500 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఇంటర్మీడియట్ చాలా కీలకమైనదని, ఈ దశలో మంచి విలువలతో కూడిన విద్య నేర్చుకుంటే జీవితం ఎంతో ఉన్నతంగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు, ప్రజ్ఞ యాజమాన్యం ప్రజ్ఞ నరసింహారెడ్డి, హేమలత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలతో రోటరీ క్లబ్ సభ్యులు

భూములు చూపాలని జెసికి వ్యకాస వినతి

ప్రజాశక్తి - ఆత్మకూరు

మిడుతూరు మండల కేంద్రంలో దళితులకు, బిసిలకు 1996లో ఇచ్చిన పట్టా పాసుపుస్తకాలకు భూములు చూపాలని కోరుతూ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు పి.పకీరు సాహెబ్, టి.ఓబులేష్, వి.వేణుగోపాల్‌లు జాయింట్ కలెక్టర్ నిశాంతికి వినతిపత్రం సమర్పించారు. గురువారం మండలంలోని చెరుకుచర్ల గ్రామానికి విచ్చేసిన జెసిని వారు కలిసి సమస్యను విన్నవించారు. ఈ సందర్భంగా వ్యకాసం మాట్లాడుతూ మిడుతూరు మండల కేంద్రంలో దళితులకు, బిసిలకు 1996లో ఇచ్చిన పట్టా, పాస్ పుస్తకాలకు భూములు చూపాలని మూడు రోజుల నుండి స్థానిక తహశీల్దార్ కార్యాలయం ముందు బాధితులు నిరాహార దీక్ష చేస్తున్నా ఏ అధికారి వచ్చి సమస్య పరిష్కరిస్తామని చెప్పకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జెసి వెంటనే స్పందించి దళితులకు ఇచ్చిన పట్టాలకు భూములు చూపాలని, లేనిపక్షంలో భూములు చూపేవరకు ఆందోళన కొనసాగిస్తామని, అవసరమైతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో సుజ్ఞానం, ఏసన్న, తిరుపతయ్య తదితరులు పాల్గొన్నారు.

జెసికి వినతిపత్రం అందజేస్తున్న వ్యకాస నాయకులు

విద్యార్థులను అభినందిస్తున్న కళాశాల సిబ్బంది

ఇంటర్ ఫలితాల్లో 'తెరిసా' విజయభేరి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలోని థెరిసా జూనియర్ కళాశాల విద్యార్థులు ఇంటర్ ఫలితాలలో పట్టణం ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచి విజయభేరి మోగించారు. ద్వితీయ సంవత్సరం ఎంపిసిలో ఫజియా 982, నజీమా 982, బైపిసిలో శిరీష 964, ప్రథమ సంవత్సరం ఎంపిసిలో పవన్ 455, బైపిసిలో సనా ఫాతిమా 416 మార్కులతో విజయ కేతనం ఎగుర వేశారు. కళాశాల కరస్పాండెట్ డాక్టర్ సతీష్, ప్రిన్సిపల్ హరికృష్ణ, అధ్యాపక బృందం విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సత్తా చాటిన ప్రభుత్వ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి -శ్రీశైలం ప్రాజెక్టు

సుండిపెంట వెస్ట్రన్ కాలనీకి చెందిన బెల్లంకొండ హిమజ ఎంపిసిలో 957 మార్కులు సాధించి ప్రభుత్వ జూనియర్ కళాశాల టాపర్‌గా నిలిచింది. అలాగే శ్రీశైలంకి చెందిన ఎం.భువనేశ్వరి బైపిసిలో 952 మార్కులు సాధించింది. సివిల్ సాధించి సామాన్య ప్రజలకు తనవంతు సేవ చేయాలనే తపన ఉందని బెల్లంకొండ హిమజ తెలిపారు.

హిమజ

కొలిమిగుండ్ల : ఇంటర్ ఫలితాల్లో కొలిమిగుండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారని ప్రిన్సిపల్ శ్రీనివాసులు తెలిపారు. ప్రథమ సంవత్సరం బైపిసిలో షఫీయాబి 397/440, ఎం.పద్మజ 363/440, సిఇసిలో శేంషదేవి 433/500, డి ధరణి 368/500, ద్వితియ సంవత్సరం ఎంపీసీలో వి మహేష్ బాబు 762, ఎస్ చరిత 722, బైపీసీలో బి మౌనిక 885, ఏ శివాని 875, ఎస్ కల్పన 840, సీఈసీలో సి ఆనంద్739, ఎన్ సుదర్శన్ 709 మార్కులు సాధించి టాపర్లుగా నిలిచారని చెప్పారు. ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో కొలిమిగుండ్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

ప్యాపిలి : ప్యాపిలిలోని ప్రభుత్వ గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు ఇంటర ఫలితాల్లో ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం గురువారం తెలిపారు. ఆయన మాట్లాడుతూ తమ విద్యార్థిని కె.మానస 976 మార్కులు సాధించి నంద్యాల జిల్లా టాపర్‌గా నిలవడం గర్వంగా ఉందన్నారు. ద్వితీయ సంవత్సరం 76 మందికి 39 మంది పాసై 51.32 శాతం, మొదటి సంవత్సరం 89 మందికి 35 మంది పాసై 39.33 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్, టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బంది, కళాశాల కమిటీ చైర్మన్ లక్ష్మన్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో లెక్చరర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

కె.మానస

రుద్రవరం : ఇంటర్ ఫలితాల్లో ఆదర్శ పాఠశాల, కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారని ప్రిన్సిపల్ సంగెపు నాగేశ్వరావు తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఇంటర్ రెండవ సంవత్సరం డి. నాగేశ్వరీ బాయి బైపిసి 935, ఎంపిసిలో బి.శిల్ప 934, సిఇసిలో సి.ప్రవీణ్ 927, మొదటి సంవత్సరంలో ఎంపిసిలో బైరీ వంశీ 361, బైపిసిలో అర్.శశికళ 384, సిఇసి మహిధర్ యాదవ్ 372 మార్కుల సాధించారని అన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

నాగేశ్వరీ బాయి

30న శ్రీశ్రీ జయంతి : అరసం

ప్రజాశక్తి - నంద్యాల

అరసం నంద్యాల జిల్లా శాఖ ఆధ్వర్యంలో నూనెపల్లె తిక్క స్వామి దర్గా సమీపాన గల భగత్ సింగ్ జనచైతన్య విజ్ఞాన గ్రంథాలయంలో ఈ నెల 30న శ్రీశ్రీ జయంతి వేడుకలు నిర్వహించనున్నట్లు అరసం జిల్లా కన్వీనర్ ముర్తుజా గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సాహిత్యవేత్తలు, రచయితలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

గురురాజాలో ఘనంగా అవార్డ్స్ ఫెస్ట్ వేడుకలు

ప్రజాశక్తి - నంద్యాల

నంద్యాల పట్టణం ఎన్జీవో కాలనీలోని శ్రీ గురు రాజ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో గురురాజా అవార్డు ఫెస్ట్ వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నంద్యాల మండల విద్యాశాఖ అధికారి బ్రహ్మం, డాక్టర్ జి.రామకృష్ణ రెడ్డి, డాక్టర్ జి.రవికృష్ణ , స్కూల్ డైరెక్టర్ పి. షేక్షావలి రెడ్డి హాజరయ్యారు. సుచిర్ ఇండియా ఫౌండేషన్ వారు నిర్వహించిన సి.వి రామన్ యంగ్ జీనియస్ సైన్స్ ఒలంపియాడ్‌లో పి.సరయు స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్‌తో పాటు నగదు పారితోషకాన్ని అందుకోవడం విశేషం. స్టేట్ ర్యాంకుతో పాటు డిస్టిక్ లెవెల్లో 11 మంది విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. లిటిల్ చాంప్స్ మాథ్స్ సైన్స్ ఒలంపియాడ్‌లో పి. గౌరీనాథ్ స్టేట్ సెకండ్ ర్యాంక్, ఓ.బిందు స్టేట్ థర్డ్ ర్యాంక్ సాధించి గోల్డ్ మెడల్ పాటు నగదు పారితోషకాన్ని అందుకున్నారు. లిటిల్ చాంప్స్ ఇంగ్లీష్ ఒలంపియాడ్‌లో డి. వైష్ణవి, సిహెచ్.రామిరెడ్డి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించి గోల్డ్ మెడల్ అందుకున్నారు. ఇంట్రా స్కూల్ కాంపిటీషన్లో భాగంగా విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్ల భాషా పరిజ్ఞానాన్ని పెంపొందించుటకు పబ్లిక్ స్పీకింగ్ కాంపిటీషన్ నిర్వహించి అందులో థర్డ్ క్లాస్ నుండి 9 క్లాస్ వరకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 27 మంది విద్యార్థులకు గోల్డ్ మెడల్‌తో పాటు ప్రదమస్థానం 2,000, ద్వితీయ స్థానం 1,000 రూపాయల నగదు పారితోషికాన్ని అందజేశారు. గురు రాజా ఇంట్రా స్కూల్ మెరిట్ స్కాలర్‌షిప్ టెస్ట్ కాంపిటీషన్ ద్వారా ఒకటో తరగతి నుండి 9వ తరగతి విద్యార్థులకు స్కాలర్‌షిప్ టెస్ట్ నిర్వహించి 37 మంది విజేతలకు ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు నగదు పారితోషికాన్ని, గోల్డ్ మెడల్‌తో పాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. విద్యార్థులకు 1,32,000 వేల రూపాయల నగదు పారితోషికాన్ని స్కాలర్‌షిప్ రూపంలో వచ్చే విద్యా సంవత్సరంలో రాయితీ ఇవ్వబడును. అతిధులు విద్యార్థులకు గోల్డ్ మెడల్ తో పాటు స్కాలర్‌షిప్ రూపంలో ప్రశంసాపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ గురురాజా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను అన్ని రంగాల్లో విజ్ఞులుగా తీర్చిదిద్దుతున్నారనుటకు రాష్ట్రస్థాయిలో ఒలంపియాడ్‌లో గోల్డ్ మెడల్ సాధించడం వారి విద్యా విధానాలకు నిదర్శనమన్నారు. అనంతరం విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శనలు ఆహుతులను అలరించాయి. కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బహుమతులు అందచేస్తున్న ముఖ్య అతిథులు

ప్రతి ఇంటికీ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ప్రజాశక్తి - ఆత్మకూర్

ప్రతి ఇంటికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆత్మకూరు మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ ఆసియా అన్నారు. గురువారం ఆత్మకూరు పట్టణంలోని అర్బన్ కాలనీ, వెంగల్ రెడ్డి నగర్ కాలనీలోని 21, 22వ వార్డులలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రజలు సిసి రోడ్లు, డ్రైనేజీ, నీటి సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ వైస్ చైర్మన్ రాజగోపాల్, కోఆప్షన్ సభ్యుడు ఎంఎ రషీద్, కౌన్సిలర్లు బోయ లక్ష్మమ్మ, బోయ పార్వతి, హరి ప్రసాద్, రంగస్వామి, తహశీల్దార్ ప్రకాష్ బాబు, కమిషనర్ శ్రీనివాస్ రావు, మండల వ్యవసాయ శాఖ అధికారి విష్ణువర్ధన్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికారి రమేష్ బాబు, ఎస్సై హుస్సేన్ భాష, మెప్మా అధికారులు విజయభారతి, హుస్సేన్ బి, ఐసిడిఎస్ అధికారులు విజయలక్ష్మి, నాగేశ్వరి, వైసిపి పట్టణ అధ్యక్షుడు సయ్యద్ మీర్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **బనగానపల్లె :** ఎన్నికలు ఎప్పుడు జరిగినా వైసిపిని అఖండ మెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కోరారు. మండలంలోని నందవరం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు చౌడేశ్వరి దేవస్థానం మాజీ చైర్మన్ పి.ఆర్ వెంకటేశ్వర రెడ్డి, కేడిసిసి బ్యాంకు జిల్లా డైరెక్టర్ పి ఆర్ మురళీమోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు తులసి రెడ్డి, దశరథరెడ్డి, చిన్న ఓబుల్ రెడ్డి, పి.బి గణేష్ యాదవ్, చిన్న సుబ్బయ్య గౌడ్, నాగరాజు, బాలయ్యల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. ఇంటింటికి వెళ్లి జగనన్న సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే వివరించారు. ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శివరామయ్య, ఎంఈఓ స్వరూప, వ్యవసాయ అధికారి సుబ్బారెడ్డి, విద్యుత్ రూరల్ ఏఈ గర్జప్ప, వెలుగు ఏపిఎం తిరుపాల్ రెడ్డి, పంచాయతీరాజ్ ఇంజనీర్ రమణ, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, మండల అధికారులు, గ్రామ సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు. **బేతంచర్ల :** రాజకీయాలకతీతంగా అభివృద్ధి చేయడం ఒక వైసిపి ప్రభుత్వానికే సాధ్యమని ఎంపిపి బుగ్గన నాగభూషణం రెడ్డి అన్నారు. జగనన్న నీవే మా నమ్మకం భవిష్యత్తు కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆర్ కొత్తపల్లి గ్రామంలో ఎంపీటీసీ మునేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎంపీడీవో వెంకన్న, ఎంఈఓ సోమశేఖర్, గోరుమానుకొండ సర్పంచ్ కోడే వెంకటేశ్వర్లు, ఎద్దులన్న, చంద్రశేఖర్, రామళ్లకోట కృష్ణుడు, తిమోతి, బీరేలు నాగేశ్వర్ రెడ్డి, తిరుమలేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే శిల్పా, చైర్మన్ డాక్టర్ ఆసియా

బనగానపల్లె : సంక్షేమ పథకాల బుక్లెట్లను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

బేతంచెర్ల : ఆర్.కొత్తపల్లిలో ప్రజలతో మాట్లాడుతున్న ఎంపిపి

IN THE COURT OF PRINCIPAL JUNIOR CIVIL JUDGE : DHONE
O.S. No. 610/2022
Andhra Pragathi Grameena Bank
Rep by its Branch Manager, Veldurthi ..... Plaintiff
Vs
1) Madiga Bala Krishna @ Madiga Balu aged about 46 years S/o. M.Pullappa @Yellappa Hindu Agriculturist, R/o. Madapuram Village Now at : Sai Nagar Back Side of Sai Baba Temple, NH-44, Dhone Town. ..... Defendant
ప్రతివాదికి సమను
పై దావాను వాది అయిన బ్యాంకు ద్వారా లోన్ అగ్రిమెంట్‌పై నీవు తీసుకున్న అప్పును రాగోరి దావా దాఖలు చేసినారు. నీకు కోర్టు వారు సమన్స్ పంపిన తీసుకోనందున ఈ పేపరు ద్వారా కోర్టు సమన్స్ ఇవ్వడం జరిగినది. కావున 16-06-2023వ తేది రోజున పై కోర్టు నందు ఉదయం 10-30 గంటలకు నీవు కాని నీతరపున న్యాయవాది కాని హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకొనవలెను. లేనంతట నీ పరోక్షమందు తీర్మానించబడును.
కోర్టు వారి ఉత్తర్వుల మేరకు
వాయిదా తేది : 15-06-2023
M. GOPAL REDDY
Advocate
డోన్ - 518222, నంద్యాల జిల్లా.
Cell : 9440557898

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P. 104/ 2022 O.S. 463/2019
బాల మణికంఠ. ...DHr
Vs
వడ్డె బత్తుల వెంకటరమణ
తండ్రి లేట్ మద్దయ్య,
ఇంటి నెం. 8/362,
ప్యాపిలి (గ్రామం), & (మండలం),
నంద్యాల (జిల్లా). ...JDr
ఆర్డరు 21 రూలు 66 సిపిసి ప్రకారముగా JDr కి నోటీసు
తీర్పు ఋణగ్రస్తుడయిన JDr వి.బి.వెంకటరమణ అను నీపై పైన చెప్పబడిన దావా డిక్రీని పొందిన వారు అయిన సి.బాలమణికంఠ అనునతడు నీ యొక్క E.P షెడ్యూలు స్థిరాస్థిని విక్రయమునకు గాను మనవి చేసుకొనియున్నారు. కనుక విక్రయ షరతులను ప్రకటన ద్వారా నిర్ణయించుటకు గాను 19/05/2023వ తారీఖున కుదుర్చబడునని ఇందుమూలకంగా నీకు తెలియజేయడం అయినది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 19/05/2023
M. NAGABUSHANA REDDY, MA, LLB
A.SREEDHAR, BSc, LLB
V.Ravi Prakash, B.A, LLB
S.Heena Begum, B.com (Comp) LLB
DHr పరం న్యాయవాదులు,
Dhone-518222, Nandyal (Dt), A.P.
Mobile : 9440294133

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P. 103/ 2022 O.S. 365/2019
లక్ష్మి రంగయ్యశెట్టి. ...DHr
Vs
వడ్డె బత్తుల వెంకటరమణ
తండ్రి లేట్ మద్దయ్య,
ఇంటి నెం. 8/362,
ప్యాపిలి (గ్రామం), & (మండలం),
నంద్యాల (జిల్లా). ...JDr
ఆర్డరు 21 రూలు 66 సిపిసి ప్రకారముగా JDr కి నోటీసు
తీర్పు ఋణగ్రస్తుడయిన JDr వి.బి.వెంకటరమణ అను నీపై పైన చెప్పబడిన దావా డిక్రీని పొందిన వారు అయిన లక్ష్మి రంగయ్యశెట్టి అనునతడు నీ యొక్క E.P షెడ్యూలు స్థిరాస్థిని విక్రయమునకు గాను మనవి చేసుకొనియున్నారు. కనుక విక్రయ షరతులను ప్రకటన ద్వారా నిర్ణయించుటకు గాను 19/05/2023వ తారీఖున కుదుర్చబడునని ఇందుమూలకంగా నీకు తెలియజేయడం అయినది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 19/05/2023
M. NAGABUSHANA REDDY, MA, LLB
A.SREEDHAR, BSc, LLB
V.Ravi Prakash, B.A, LLB
S.Heena Begum, B.com (Comp) LLB
DHr పరం న్యాయవాదులు,
Dhone-518222, Nandyal (Dt), A.P.
Mobile : 9440294133

మహారాజ శ్రీ డోన్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
E.P. 102/ 2022 O.S. 364/2019
బాల మణికంఠ. ...DHr
Vs
వడ్డె బత్తుల వెంకటరమణ
తండ్రి లేట్ మద్దయ్య,
ఇంటి నెం. 8/362,
ప్యాపిలి (గ్రామం), & (మండలం),
నంద్యాల (జిల్లా). ...JDr
ఆర్డరు 21 రూలు 66 సిపిసి ప్రకారముగా JDr కి నోటీసు
తీర్పు ఋణగ్రస్తుడయిన JDr వి.బి.వెంకటరమణ అను నీపై పైన చెప్పబడిన దావా డిక్రీని పొందిన వారు అయిన సి.బాలమణికంఠ అనునతడు నీ యొక్క E.P షెడ్యూలు స్థిరాస్థిని విక్రయమునకు గాను మనవి చేసుకొనియున్నారు. కనుక విక్రయ షరతులను ప్రకటన ద్వారా నిర్ణయించుటకు గాను 19/05/2023వ తారీఖున కుదుర్చబడునని ఇందుమూలకంగా నీకు తెలియజేయడం అయినది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేది : 19/05/2023
M. NAGABUSHANA REDDY, MA, LLB
A.SREEDHAR, BSc, LLB
V.Ravi Prakash, B.A, LLB
S.Heena Begum, B.com (Comp) LLB
DHr పరం న్యాయవాదులు,
Dhone-518222, Nandyal (Dt), A.P.
Mobile : 9440294133